www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 09, మార్చి 2024

సంపుటి: 5 సంచిక: 289, పేజీలు: 12, వెల: రూ.5/-

బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు

కావలెను

తెలంగాణ రాష్ట్రంలో వెలుతురు తెలుగు దిన పత్రిక, యందు పని చేయుటకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

86398 40328

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్, హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి, సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట, జిల్లా కేంద్రాల్లో ఉండి పనిచేసేవారికి ప్రాధాన్యత




పేద, మధ్యతరగతి ప్రజల కోసం

## మెట్రో ఫేజ్-2

- ఇది ఒరిజినల్ హైదరాబాద్ సిటీ
- చాంద్రాయణగుట్టలో మెట్రో జంక్షన్
- పాతబస్తీ మెట్రోరైలు ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (వెలుతురు): కులీ కుతుబ్ షాహీ నుంచి నిజాం వరకు నగర అభివృద్ధికి కృషి చేశారు. హైదరాబాద్ నగర ప్రతిష్టను నిలబెట్ట దానికే మేం మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలతో ముందుకెళు తున్నాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజక ీయాలు.. మిగతా సమయంలో అభివృద్ధిపైనే మా దృష్టి. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఇది ఒరిజినల్ హైదరాబాద్ సిటీ. ఒరిజినల్ సిటీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు మేం కృషి చేస్తున్నాం. మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొంది స్తున్నాం. మిగతా..2లో

## బీజేపీ పెద్ద కుటుంబం..

**కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం**

**కరీంనగర్‌కు 12 వేల కోట్ల ప్రాజెక్టులు తీసుకొచ్చా**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్**



హైదరాబాద్, మార్చి 8 (వెలుతురు): బీజేపీ అనేది పెద్ద కుటుంబం.. కుటుంబం అన్నప్పుడు చిన్న చిన్న సమస్యలు ఉంటాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పేర్కొన్నారు. తనకు కల్మషం ఉండదని, ఎవరి మీద కోపం ఉండదని.. ఎవరితో తనకు అభిప్రాయ భేదాలు లేవని ఆయన తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీ కోసం పని చేయక పోతే కన్నా తల్లికి ద్రోహం చేసినట్టేనన్నారు. తన వల్లనే పార్టీ ఉందని ఎప్పుడు చెప్పుకోలేదన్న ఆయన.. బండి సంజయ్ ఉన్న లేకున్నా మిగతా..2లో



## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

**వేకువజామునుంచే ఆలయాలకు పోతెత్తిన భక్తులు**

**అభిషేకాలు, లింగార్చనలు నిర్వహణ**

**వేయిస్తంభాల గుడిలో కిషన్ రెడ్డి పూజలు**

హైదరాబాద్, మార్చి8 (వెలుతురు): తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభతో ఆలయాలు కిటకిటలాడు తున్నాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే శివయ్య దర్శనానికి పోటెత్తారు. శివరాత్రి పండుగ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, కొమురవెల్లి, కొద్వటూరు, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గోదావరి నదీ తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటాక భక్తులను దర్శనానికి అనుమతించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శ్రీశైలంలో నేడు పాగాలంకరణ, కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. శివనామస్మరణతో శ్రీగిరి క్షేత్రం మార్మోగుతోంది. మరోవైపు, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సైతం వైభవంగా సాగుతున్నాయి. ఈ నెల 11 వరకూ ఈ ఉత్సవాలు సాగనున్నాయి. శ్రీశైలంలో స్వామి, అమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. శుక్రవారం



రాత్రి 12 గంటలకు స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. ఏపీలోని బాపట్ల జిల్లా చినగంజాం మండలం సోపిరాల, కొత్తపాలెం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి దర్శనానికి ఉదయం నుంచే పోటెత్తారు. అటు, కోనసీమ జిల్లాలోని పంచారామ క్షేత్రం ద్రాక్షారామంలో భక్తుల మిగతా..2లో

## సిలిండర్‌పై వంద తగ్గించిన మోడీ

**ఎన్నికల జిమ్మిక్కు అంటూ విపక్షాల విసుర్లు**

న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని మహిళలకు భారీ కానుక ప్రకటించారు.



లోక్‌సభ ఎన్నికలకు ముందు..మహిళా దినోత్సవ కానుకగా ఎల్పీజి సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన ఈ ప్రకటన చేశారు.ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో రూ.100 తగ్గింపు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ మిగతా..2లో



## ఖరారైన పొత్తు

**స్టాలిన్‌తో మిత్రపక్షాలు భేటీ**

**రెండు పార్టీలతో 2019 పొత్తు మళ్లీ పునరావృతం**

తమిళనాడు,మార్చి8(వెలుతురు): తమిళనాడులో అధికార డీఎంకేతో మిత్రపక్షాల సీట్ల ఒప్పందం దాదాపుగా ఖరారైంది. మిత్రపక్షాలైన వీసీకే, మిగతా..2లో






## సమ్మక్క-సారక్క తాత్కాలిక ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభం

**ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క, ఎంపీ మాలోత్ కవిత**

ములుగు,మార్చి8(వెలుతురు): ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం ముందుకు కదిలింది. ఇటీవల బడ్జెట్‌లో రూ.900ల కోట్లు కేటాయించిన కేంద్రం వచ్చే విద్యా సంవత్సరం నుంచే క్లాస్‌లు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తోంది. అలాగే తాత్కాలికంగా తరగతుల నిర్వహణ కోసం ములుగు మండలం జాకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను కేటాయించింది. దీంతో వైటీసీలో తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్‌కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాకారంలో సమ్మక్క సారక్క తాత్కాలిక ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభించు కోవడం సంతోషకరమైన మిగతా..2లో

## 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

**వయనాడ్ నుంచే రాహుల్ మరోమారు పోటీ**

**ఛత్తీస్‌ఘడ్ నుంచి మాజీ సెం భూపేశ్ భగేల్ పేరు**

**తిరువనంతపురం బరిలో మరోమారు శశిథరూర్**

**తెలంగాణ నుంచి నాలుగు పేర్లు ప్రకటన**

న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు): లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా 36 మందితో కూడిన జాబితా విడుదలైంది. రాహుల్ గాంధీ ప్రస్తుతం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోని మిగతా..2లో






## తెలంగాణలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులు వీరే

- తొలి జాబితాపై రేవంత్ ముద్ర
- తొలిసారి లోక్‌సభ బరిలో కుందూరు రఘువీర్ రెడ్డి,చల్లా వంశీచంద్ రెడ్డి

హైదరాబాద్, (వెలుతురు): తెలంగాణలో నాలుగు స్థానాలకు అభ్యర్థులను కాంగ్రెస్ ఖరారు చేసింది.

1) జహీరాబాద్ – సురేష్ షెట్కర్
2) మహబూబ్ నగర్ – చల్లా వంశీచంద్ రెడ్డి
3) నల్గొండ – కుందూరు రఘువీర్ రెడ్డి
4) మహబూబాబాద్ – బలరాం నాయక్

వీరిలో నల్గొండ నుంచి యువనేత, మాజీ మంత్రి జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డి, మహబూబ్ నగర్ నుంచి యువనేత చల్లా వంశీచంద్ రెడ్డి తొలిసారి లోక్‌సభ బరిలో పోటీకి సిద్ధమవుతున్నారు. కాగా తాజాగా వెలువడిన కాంగ్రెస్ తొలిజాబితా పరిశీలిస్తే, సీఎం రేవంత్ రెడ్డి ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. అభ్యర్థుల ఎంపికలో రేవంత్‌కు నాయకత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు కనిపిస్తోంది. దీన్నిబట్టి తర్వాత జాబితాలో కూడా రేవంత్ ముద్ర కొనసాగుతుందన్నది సుస్పష్టం. కాగా తాజా జాబితాలో స్థానం సంపాదించిన వారంతా గెలుపుగుర్రాలేనన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## 280 మంది విద్యార్థుల కిడ్నాప్

**నైజీరియాలో స్కూల్స్‌పై ముష్కరుల దాడి**

న్యూఢిల్లీ,మార్చి8 (వెలుతురు): వాయువ్య నైజీరియాలోని పాఠశాలలపై దాడి చేసి ముష్కరులు 280 మందికి పైగా విద్యార్థులను కిడ్నాప్ చేశారు. విమోచన క్రయధనం కోసం సామూహిక కిడ్నాప్‌లు ఆఫ్రికాలోని అత్యధిక జనాభా కలిగిన నైజీరియా దేశంలో సర్వసాధారణం. నేరస్థుల ముఠాలు పాఠశాలలు, కళాశాలలను లక్ష్యంగా చేసుకున్నాయి, ముఖ్యంగా వాయువ్య ప్రాంతంలో ఇటువంటి దాడులు ఇటీవలే తగ్గాయి. కడునా రాష్ట్రంలోని స్థానిక ప్రభుత్వ అధికారులు గురువారం కురిగా పాఠశాలపై కిడ్నాప్ దాడిని ధృవీకరించారు. అయితే వారు ఇంకా ఎంత మంది పిల్లలను అపహరించారు



అనేదానిపై కసరత్తు చేస్తున్నందున సంఖ్యలు ఇవ్వలేదు. చికున్ జిల్లాలోని జీఎస్ఎస్ కురిగా పాఠశాల ఉపాధ్యాయుల్లో ఒకరైన సాని అబ్దుల్లాహి గురువారం రాత్రి ముష్కరులు గాల్లోకి కాల్పులు జరుపుతుండగా మిగతా..2లో

## సమ్మక్క-సారక్క తాత్కాలిక ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి..

విషయమని పేర్కొన్నారు. 335 ఎకరాలకు గాను,50 ఎకరాలు ఇంకా భూసేకరణ జరగాల్సి ఉందన్నారు. పూర్తిస్థాయిలో భూసేకరణ కాగానే యూనివర్సిటీ భవనాల శాశ్వత నిర్మాణం చేపడతామన్నారు. సమ్మక్క సారక్క సెంట్రల్ యూనివర్సిటీకి హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ మెంటర్‌గా పనిచేస్తుందన్నారు. భూసేకరణ పూర్తికాగానే దేశ ప్రధానిని, రాష్ట్ర ముఖ్యమంత్రిని పిలిచి సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీకి భూమి పూజ చేపిస్తామన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రాంతంలో ఉండడం ఈ ప్రాంత వాసులు చేసుకున్న అదృష్టమన్నారు. ఆర్కియాలాజికల్ డిపార్ట్మెంట్ ద్వారా 7 కోట్ల రూపాయలుతో పాటు, రాష్ట్ర ప్రభుత్వానికి టూరిజం డిపార్ట్మెంట్ ద్వారా 60 కోట్ల రూపాయలు అప్పగించి అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీలో 35 శాతం సీట్లు గిరిజనులకు కేటాయించేలా చూస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.అనంతరం రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళలందరికీ మహిళా దినోత్సవ, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. 2014లో యూనివర్సిటీ చట్టం విభజన బిల్లు పెట్టడం జరిగిందన్నారు. దాదాపు 900కోట్ల రూపాయలు గిరిజన యూనివర్సిటీకి కేటాయించి ప్రారంభించడం చాలా గొప్ప విషయమన్నారు. దేశ ప్రధాని సమ్మక్క-సారలమ్మ తల్లులతో పేరుతో యూనివర్సిటీ ప్రారంభించడం సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకతీతంగా ములుగు జిల్లా అభివృద్ధికి కేంద్రం సహకరించాలని మంత్రి కోరారు. గిరిజన యూనివర్సిటీలో గిరిజనులకు 35శాతం సీట్లు కేటాయించడం సంతోషమన్నారు.

## సిలిండర్‌పై వంద తగ్గించిన మోడీ

మొదటి పేజీ తరువాయి..

నేతృత్వంలోని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ఇచ్చారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్‌పీజీ సిలిండర్ల ధరను రూ. 100 తగ్గించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు స్పందించాయి. మహిళా దినోత్సవం సందర్భంగా నారీ శక్తిని బలపరిచే క్రమంలో వంట గ్యాస్ ధరను సిలిండర్‌కు రూ. 100 చొప్పున తగ్గించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే కేంద్రం నిర్ణయంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ ఎత్తుగడేనని, ఇది మోదీ సర్కార్ మోసపూరిత చర్యని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే ఆక్షేపించారు. గత తొమ్మిదేండ్లు గా అధికారంలో ఉన్న కాషాయ పాలకులకు గతంలో ఇలా ఎందుకు ఆలోచించలేదని ఆమె ప్రశ్నించారు. ఎన్నికలు ముంచుకొచ్చినప్పుడే వారికి గ్యాస్ ధరల భారం గుర్తుకువచ్చిందా అని నిలదీశారు. తమ ప్రభుత్వ హయాంలో గ్యాస్ సిలిండర్ కేవలం రూ. 430కే లభించేదని గుర్తుచేశారు. గత ఏడు నెలలుగా గ్యాస్ ధరలను ఎందుకు తగ్గించలేదని, ఎన్నికలకు ముందు ఇప్పుడే ఇలా ఎందుకు చేశారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే కేంద్రాన్ని నిలదీశారు. బీజేపీ తెలివైన పార్టీ అని వారు రూ. 395 విలువైన సిలిండర్లను రూ. 1000కి విక్రయిస్తూ ఇప్పుడు ప్రధాని మోదీ దాన్ని రూ. 100 తగ్గించినట్టు ఆర్భాటంగా ప్రకటించారని కాంగ్రెస్ ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుట్ వ్యాఖ్యానించారు. తృణమూల్ నేత సాఘరికా ఘోష్ సైతం గ్యాస్ ధరల తగ్గింపు ప్రకటించిన సమయాన్ని తప్పుపట్టారు. గత కొన్ని నెలలుగా మహిళలు వంట గ్యాస్ భారాన్ని మోయలేకున్నారని, గ్లోబల్ మార్కెట్‌లో ధర తగ్గినా దేశీ మార్కెట్‌లో తగ్గించలేదని, ఇప్పుడు ఎన్నికల ముందు రూ. 100 తగ్గించారని ఆమె పేర్కొన్నారు. భారత్‌కు ప్రధాన మంత్రి అవసరమని, ఎన్నికల మంత్రి అవసరం లేదని ఆమె దుయ్యబట్టారు.

## ఖరారైన పొత్తు

మొదటిపేజీ తరువాయి..

ఎండీఎంకేలతో సీట్ల సర్దుబాటు పూర్తైంది. రెండు పార్టీలతో 2019 ఒప్పందాన్ని మళ్లీ పునరావృతం చేశారు. విడుతలై చిరుతైగల్ కట్చి (విసికె)కి రెండు సీట్లు కేటాయించగా, ఈ రెండు కూడా రిజర్వ్ సీట్లు. వైకో నాయకత్వంలోని ఎండీఎంకేకు ఒక సీటును కేటాయించారు. దీంతో పాటు 2019లో ఈ పార్టీకి ఒక రాజ్యసభ సీటు కూడా ఇచ్చారు. సీట్ల షేరింగ్ విషయమై డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో డీఎంకే అధ్యక్షుడు, సీఎం స్టాలిన్‌తో వీసీకే, ఎండీఎంకే అధ్యక్షులు థోల్ తిరుమావళవన్, వైకో సీట్ల షేరింగ్‌పై సంతకాలు చేశారు. చిదంబరం, విల్లుపురం ఎంపీ స్థానాల నుంచి తమ పార్టీ పోటీ చేస్తుందని వీకేసీ చీఫ్ తిరుమావళవన్ అన్నారు.

ఈయన గతంలో చిదంబరం నుంచి పోటీ చేసి గెలుపొందాడు. అయితే, ఈ సారి పార్టీ ఒక జనరల్ సీటులో పాటు 3 స్థానాల్ని కోరిందని, అయితే తమిళనాడు, భారత రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని, ఈసారి డీఎంకేని గెలిపించాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని రెండు సీట్లు తీసుకున్నామని ఆయన వెల్లడించారు. తమ పార్టీ కర్ణాటక, కేరళ, తెలంగాణలోని 15 స్థానాల నుంచి అభ్యర్థుల్ని బరిలోకి దింపుతుందని వెల్లడించారు. సీట్ల పంపకం కుదిరిందని ఎండీఎంకే చీఫ్ వైకో తెలిపారు. డీఎంకే ఇప్పటికే వీసీకే, ఎండీఎంకేతో పాటు మిత్రపక్షాలైన సీపీఐ (ఎం), సీపీఐ, ఐయూఎంఎల్, కేఎండీకేలతో సీట్ల పంపకాల ఒప్పందాలను ఖరారు చేసుకుంది. కాంగ్రెస్‌తో ఇంకా ఒప్పందం కుదరలేదు. తమిళనాడులో సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయన్స్(ఎస్‌పీఏ)కి డీఎంకే నాయకత్వం వహిస్తోంది. 2019 ఎన్నికల్లలో పుదుచ్చేరితో పాటు రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాల్లో 38 స్థానాల్ని డీఎంకే కూటమి గెలుచుకుంది.

## 280 మంది విద్యార్థుల కిడ్నాప్

మొదటి పేజీ తరువాయి..

పలువురు విద్యార్థులతో పాటు సిబ్బంది తప్పించుకోగలిగారని తెలిపారు. “కిడ్నాప్‌కు గురైన వారి వాస్తవ సంఖ్యను గుర్తించడానికి మేము పని చేయడం ప్రారంభించాము” అని అతను పాఠశాలను సందర్శించిన స్థానిక అధికారులతో చెప్పాడు. GSS కురిగలో, 187 మంది పిల్లలు తప్పిపోయారు, ప్రాథమిక పాఠశాలలో, 125 మంది పిల్లలు తప్పిపోయారు, కానీ 25 మంది తిరిగి వచ్చారు.” స్థానిక నివాసి ముహమ్మద్ ఆడమ్ “280 కంటే ఎక్కువ మంది కిడ్నాప్ అయ్యారు. మేము మొదట ఈ సంఖ్య 200 అని అనుకున్నాము, కానీ జాగ్రత్తగా లెక్కించిన తర్వాత కిడ్నాప్ గురైన పిల్లల సంఖ్య 280కు పైగా ఉండొచ్చని తెలుస్తోంది” అని పేర్కొన్నారు. కిడ్నాప్‌కు గురైన వారి సంఖ్యకు సంబంధించి స్థానిక అధికారులు, పోలీసులు ఎలాంటి లెక్కలు చెప్పలేదు. “ఈ క్షణం వరకు కిడ్నాప్‌కు గురైన పిల్లలు లేదా విద్యార్థుల సంఖ్యను మేము తెలుసుకోలేకపోయాము” అని కడునా రాష్ట్ర గవర్నర్ ఉబా సాని గురువారం సైట్‌లో విలేకరులతో అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో, స్థానికంగా బందిపోట్లు అని పిలువబడే క్రిమినల్ ముఠాలు నైజీరియాలోని వాయువ్య రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలపై పదేపదే దాడి చేశారు. అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు అభద్రతను తగ్గించడాన్ని తన ప్రాధాన్యతలలో ఒకటిగా చేసుకున్నారు.

అయితే నైజీరియా సాయుధ దళాలు దేశంలోని ఈశాన్య ప్రాంతంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న జిహాదిస్ట్ తిరుగుబాటుతో సహా అనేక రంగాల్లో పోరాడుతున్నాయి. ఈశాన్య ప్రాంతంలోని సంఘర్షణ కారణంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఉన్న మహిళలు, పిల్లలను లక్ష్యంగా ముష్కరులు దాడి చేసి దాదాపు 100 మందిని కిడ్నాప్ చేశారు.

## బీజేపీ పెద్ద కుటుంబం..

మొదటి పేజీ తరువాయి..

పార్టీ ఉంటుందన్నారు. మా నాయకుల మీద కామెంట్ చేసే అంత సంస్కార హీనున్ని కాదన్నారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు టికెట్ ఇవ్వాలన్నారు. తాను కూడా అవమానాలకు గురయ్యానని.. కార్యకర్తలకి అన్యాయం జరిగితే ప్రశ్నించే వ్యక్తిని అంటూ ఆయన తెలిపారు. చాలా మంది పోటీ చేసిన వారు పార్టీనీ వదిలి వెళ్ళిపోయారు .. దీంతో కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారన్నారు. బీజేపీ కార్యకర్తల మీద కేసులు పెట్టించిన వారిని, కార్యకర్తలను రాచి రంపాన పెట్టిన వారినీ పార్టీలో చేర్చుకోవడాన్ని వ్యతిరేకిస్తానని, అడ్డుకుంటానని బండి సంజయ్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్‌కు12 వేల కోట్ల ప్రాజెక్టులు తీసుకొచ్చానని వెల్లడించారు. వినోద్ కుమార్‌ను ఆయన పార్టీ కార్యకర్తలే గుర్తు పట్టరన్నారు. గత ఎంపీ కరీంనగర్‌కు చేసిందేమీ లేదని, అయన చేసి ఉంటే లక్ష ఓట్లతో నన్ను ఎలా గెలిపించారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేయాలా వద్దా అనే ఆలోచనలో ఉన్నారన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ కు ఓటు వేసి తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం అవుతోందని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిందని తాము హామీల్ని అమలు చేయలేక పోతున్నామని కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. 6 గ్యారంటీలు అమలు చేస్తేనే ఆ పార్టీకి ప్రజలు ఓటు వేస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తన పాలనకు రెఫరెండం అని రేవంత్ అనడం స్వాగతిస్తున్నానన్నారు.

## శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

మొదటిపేజీ తరువాయి..

రద్దీ నెలకొంది. కాకినాడ జిల్లా సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్‌లోని వెయ్యి స్తంభాల ఆలయంలో కేంద్ర మంత్రి,



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం వేయి స్తంభాల కళ్యాణ మండపంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కిషన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. సుమారు 17 ఏళ్ల తర్వాత వేయిస్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అటు, వేములవాడ రాజన్న సన్నిధి భక్త జన సంద్రంగా మారింది. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం తితిదే స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించింది. వరంగల్ నగరంలోని సిద్ధేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయం, పాలకుర్తి సోమేశ్వరాలయాల్లోనూ భక్తుల రద్దీ నెలకొంది. జయశంకర్



భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో ఉదయం నుంచే స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి గోదారి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నల్గొండ జిల్లాలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లోనూ భక్తులు స్వామిని దర్శించి మారేడు దళాలతో పూజించారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్లచెర్వు స్వయంభు శంభు లింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది.

చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి అగస్తేశ్వర స్వామి ఆలయాల్లోనూ ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని గుంటి మల్లన్న, తీర్థాల, కూసుమంచి, పెనుబల్లి, మధిరల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు.

## 36 మందితో కాంగ్రెస్ తొలి జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

వయనాడ్ నుంచి మరోమారు పోటీ చేస్తారు. తొలిజాబితాలో ఆయన పేరును ప్రకటించారు. అలాగే తిరువనంతపురం నుంచి శశిథరూర్ మరోమారు పోటీ చేయనున్నారు. ఇకపోతే ఛత్తీస్‌ఘడ్ మాజీ సిఎం భూపేశభగేల్ ఎంపిగా పోటీచేయబోతున్నారు. తాజా జాబితాలో కర్నాటక, కేరళలోనే అత్యధిక స్థానాలను ప్రకటించారు. ఇకపోతే తెలంగాణలో మొత్తం 17 పార్లమెంట్ స్థానాలకు గానూ తొలి జాబితాలో కేవలం నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. మహబూబ్‌నగర్ ఎంపీ స్థానం నుంచి చల్లా వంశీచంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. కానీ ఈ స్థానాన్ని ప్రకటించకుండా కాంగ్రెస్ అధిష్టానం నలుగురి జాబితా ప్రకటించింది. .జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్, చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి పేర్లు జాబితాలో చోటుచేసుకున్నాయి.లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ స్పీడ్ పెంచింది. 36 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. కర్ణాటక, కేరళ, హరియాణ, త్రిపుర, సిక్కిం, మేఘాలయ, మణిపుర్ రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్ నుంచి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్‌రెడ్డిని పార్టీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించినప్పటికీ, అనివార్య కారణాల వల్ల ఆ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. లోక్‌సభ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న తరుణంలో ఏఐసీసీ అభ్యర్థుల జాబితాపై కసరత్తు ముమ్మరం చేసింది. ఢిల్లీలో టీపీసీసీ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం అయ్యింది. రాహుల్ గాంధీ కేరళ వాయనాడ్ నుంచి పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. ఇక మార్పు చేర్పులు పూర్తి అయ్యాక, తుది జాబితాను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ నుంచి 7 స్థానాలకు అభ్యర్థులు ఖరారు అయ్యినట్లు సమాచారం వచ్చినా ఎందుకనో నాలుగుసీట్లను మాత్రమే ప్రకటించారు. చేవెళ్ల నుంచి మాజీమంత్రి పి.మహేందర్ రెడ్డి భార్య సునీతా మహేందర్ రెడ్డి పేరును ప్రకటించారు. వీరిద్దరూ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. ఆమె జడ్పీ ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. గురువారం ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జై రాం రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కాంగ్రెస్ సీఈసీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ భేటీకి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో తెలంగాణ నుంచి పోటీ చేసే లోక్‌సభ అభ్యర్థుల ఎంపికపై చర్చించారు. నియోజకవర్గాల వారీ బలాబలాలు, సామాజిక సమీకరణల ప్రకారం అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. పదిమంది పేర్లతో తొలి జాబితా విడుదల అవుతుందని ప్రచారం జరిగింది. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలున్నాయి. మహబూబ్‌నగర్ నుంచి వంశీచందర్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తారని ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రకటించారు. దీంతో మిగతా 16 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా వెలువడాల్సి ఉంది. కాగా, సికింద్రాబాద్, పెద్దపల్లి, నల్గొండ, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి స్థానాలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం.

కేరళ- తెలంగాణ లోక్‌సభ అభ్యర్థుల జాబితా ఖరారు చేసేందుకు నిర్వహించిన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ వయనాడ్ నుంచి రాహుల్ పోటీ చేస్తారని ఏఐసీసీ ప్రకటించింది. 2019 ఎన్నికల్లో రాహుల్ వయనాడ్‌తో పాటు అమేథీలో కూడా పోటీ చేశారు. అమేథీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ రాహుల్ గాంధీని ఓడించారు. అమేథీలో ఓడినా వాయనాడ్‌లో మాత్రం ఘన విజయం సాధించారు. అయితే ఈసారి వాయనాడ్‌లో ఇండియా కూటమి మిత్రపక్షం సీపీఐ ఇప్పటికే అభ్యర్థిని ప్రకటించిందని, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా సతీమణి అనీ రాజాను అభ్యర్థిగా ప్రకటించారని ప్రచారం జరిగింది.

దీంతో రాహుల్‌ను తెలంగాణ నుంచి కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న ఖమ్మం నియోజకవర్గం నుంచి పోటీ చేయించేందుకు తెలంగాణ పీసీసీ ప్రయత్నించింది. అయితే ఈ ఊహాగానాలకు చెక్ పెడుతూ రాహుల్ వయనాడ్ నుంచే పోటీ చేస్తారని ఏఐసీసీ స్పష్టం చేసింది. కాంగ్రెస్ తొలి జాబితాలో తిరువనంతపురం నుంచి శశి థరూర్, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ పేర్లు కూడా చేరాయి.

ఈ ఇద్దరు అనుభవజ్ఞుల పేర్లను కూడా మొదటి జాబితాలో చేర్చడం విశేషం. బీజేపీ ఇప్పటికే 9 మంది అభ్యర్థులను ప్రకటించి ప్రచారం కూడా ముమ్మరంగా చేస్తోంది. ఈ తరుణంలో ఏఐసీసీ కేవలం నలుగురి పేర్లతో తొలి జాబితా విడుదల చేయడం గమనార్హం.




## పేద, మధ్యతరగతి ప్రజల కోసం మెట్రో ఫేజ్-2

(మొదటిపేజీ తరువాయి..)

ఇందుకోసం ఇప్పటికే లండన్ థేమ్స్ నగరాన్ని అక్బరుద్దీన్‌తో కలిసి సందర్శించాం. పేద, మధ్యతరగతి ప్రజల కోసం మెట్రో ఫేజ్-2 ను తీసుకొస్తున్నాం.

ఒవైసీ హాస్పిటల్, చాంద్రాయణగుట్ట, మైలార్ దేవర్ పల్లి నుంచి ఎయిర్ పోర్టు వరకు మెట్రోరైలు ప్రాజెక్టు విస్తరణ చేయనున్నాం. చాంద్రాయణగుట్టలో మెట్రో జంక్షన్ ను ఏర్పాటు చేయబోతున్నాం. చంచల్ గూడ జైలును తరలించి విద్యార్థుల కోసం పాఠశాల, కళాశాలలు నిర్మిస్తాం.. హైదరాబాద్ సిటీలోప్రతీ గల్లీని అభివృద్ధి చేసే బాధ్యత మాది.

మైనారిటీల కోసం 4శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ది. రాష్ట్రంలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. ఇచ్చిన మాట ప్రకారం హైదరాబాద్ నగరాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం. గండిపేట నుంచి నగరంలోని 55కి.మీల పరిధిలో మూసీ నదీ పరివాహక ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం.

## నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

### ఇక ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల
### యూపిపిఎస్సీ తరహాలో నియామకాలు

**హైదరాబాద్,మార్చి8(వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు రేవంత్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఏళ్లకు ఏళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్నారు. ఉద్యోగాల భర్తీకి యూపీఎస్సీ తరహాలో నిర్ణీత కాలవ్యవధి తో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. ఇకపై ఏటా జనవరి 1వ తేదీన టీఎస్‌పీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక బోర్డుల ఆధ్వర్యంలో జాబ్ క్యాలెండర్లు ప్రకటించాలని ప్రభుత్వం భావిస్తోంది. టీఎస్పీయస్సీ గ్రూప్-1, 2, 3, 4లతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాల ఖాళీల వివరాలను ప్రకటనలు వెలువరించడం వల్ల నిరుద్యోగులు ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేం దుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో ప్రామాణిక రాష్ట్రస్థాయి ముసాయిదా జాబ్ క్యాలెండర్‌ను సిద్ధం చేస్తున్నారు. దీన్ని త్వరలోనే ప్రభుత్వ అనుమతి కోసం పంపించనుంది. ప్రభుత్వం అనుమతి వచ్చిన వెంటనే.. ఈ ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో ఏటా తెలంగాణలో కూడా రాష్ట్ర జాబ్ క్యాలెండర్ విధానాన్ని అమల్లోకి తీసుకువస్తామని కొత్త ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించింది. ముందుగా ప్రకటించిన ప్రకారంగా ఆయా విభాగాల్లోని రాష్ట్రస్థాయి ఉద్యోగాలకు ప్రామాణిక జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన తరువాత ఏ నెలలో ఏ నోటిఫికేషన్ ఇస్తారు. ఏయే నెలల్లో పరీక్షలు జరుగుతాయి.నియామక ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే విషయాలను అందులో స్పష్టంగా తెలియజేస్తారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల మేరకు ఆయా గడువు తేదీల్లోగా నియామకాలు పూర్తవుతాయి. దీనిపై ప్రభుత్వ విభాగాధి పతుల సలహాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తీసుకుంటోంది. సర్వీసు నిబంధనలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతోపాటు, ఖాళీల గుర్తింపు, ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవడంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి తదితర అంశాలను తెలుసుకుంటోంది. జాబ్ క్యాలెండర్ అమల్లోకి వస్తే.. టీఎస్‌పీఎస్సీ, పోలీసు, గురుకుల, వైద్యఆరోగ్య నియామక బోర్డుల నుంచి యేటా ఉద్యోగ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.

## ప్రాజెక్టులపై బిఆర్ఎస్ నేతల అవాస్తవాలు

### బండి సంజయ్ ఓడిపోయినా సవాళ్లేనా
### మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా

**హుస్నాబాద్,మార్చి8(వెలుతురు):** ప్రాజెక్టులపై వాస్తవాలు చెప్పేందుకు తాము ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు మాత్రం డిజిటల్ హంగులు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర, ముత్తారం గ్రామంలోని కైలాస కళ్యాణి క్షేత్రం, త్రికూటేశ్వరాలయాలను ఆయన సందర్శించారు.

అక్కడ శివాలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టులో నేడు నీళ్లు లేకుండా పోయాయన్నారు. రాష్ట్రంలో ఒక యాత్ర నిర్వహిస్తున్న నాయకుడు మమ్మల్ని నాస్తికులుగా పోలుస్తున్నాడని, దేవుని పేరుతో రాజకీయం చేసేది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. ఎంపీగా ఉండి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయావని, రాజకీయ సన్యాసం తీసుకోవాల్సింది ఆయనేనని పరోక్షంగా బండి సంజయ్‌ను విమర్శించారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రోగ్రాం ప్రారంభిస్తామన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ.2కోట్లతో ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఇప్పటివరకు 26 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. ఫ్రీ జర్నీ కోసం నెలకు రూ.350 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. సీఎంతో చెప్పి కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తామన్నారు. ఎలక్షన్ కోడ్ వచ్చేలోపే గతంలో ప్రకటించిన బాండ్స్ పేమెంట్స్ ఇష్యూ చేస్తామన్నారు.

## రెండ్రోజుల పాటు మద్రాస్ ఐఐటి సమ్మిట్

### కెటిఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం

**హైదరాబాద్,మార్చి8(వెలుతురు):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మద్రాస్ ఐఐటి ఆహ్వానం అందింది. ఐఐటీ మద్రాస్ తమ విద్య సంస్థలో జరిగే అంట్రపెన్యూరల్ సమ్మిట్ అనే కార్యక్రమంలో ప్రసంగించాల్సిం దిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ప్రతి ఏటా ఐఐటీ మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే అంట్రపెన్యూరల్ ఫెస్టివల్ ఈ- సమ్మిట్ లో కీలకోపన్యాసం చేయాలని కోరింది. ఐఐటీ మద్రాస్‌లో ప్రతి ఏటా నిర్వహించే ఈ- సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అంట్ర పెన్యూరల్ రంగంలో కీలకమైన వ్యక్తులను, సంస్థల అధిపతులను, పాలసీ మేకర్లను, ప్రముఖ వ్యక్తులను ఆహ్వానిస్తుంది. కేటీఆర్‌కున్న అపారమైన అనుభవాన్ని పురస్కరించుకొని, భవిష్యత్తు అంట్రపెన్యూరల్ ఔత్సాహికులకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో ఐఐటీ మద్రాస్ పేర్కొంది.



## కీసర, శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం

కీసర మార్చ్ 8 (వెలుతురు): కీసర ,శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం ఆత్మ సంతృప్తిని కలిగించిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. శుక్రవారం నాడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరగుట్టలో కొలువైయున్న రామలింగేశ్వర స్వామి వారిని డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక ఆర్డిఓ వెంకట్ ఉపేంద్ర, తాహాసిల్దార్ అశోక్ ఆలయ ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో ఆయనకు ప్రత్యేకంగా దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం అందజేసి స్వామివారి లడ్డు ప్రసాదములు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన పాత్రికేయులతో కాసేపు మాట్లాడారు.... కీసరలో స్వామివారి దర్శనం గొప్ప అనుభూతిని ఇచ్చింది అన్నారు. ఇక్కడ భక్తులకుఏర్పాట్లు చక్కగా చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సామాజిక ఆర్థిక కుల సర్వే ఎలాంటి విఘ్నాలు లేకుండా కొనసాగాలని కోరుకున్నట్లు తెలిపారు.

## శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో షాకింగ్ ఘటన

### విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లో ఊడిపోయిన టైర్

### పార్కింగ్ ప్రదేశంలో ఉన్న కార్లపై టైర్ పడి పలు కార్లు ధ్వంస

శాన్ ఫ్రాన్సిస్కో, మార్చ్ 8 (వెలుతురు): అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. యునైటెడ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లో దాని టైర్ ఊడిపోయింది అయితే అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి




ప్రమాదం జరగలేదు. 235 మంది ప్రయాణికులు 14 మంది సిబ్బందితో గురువారం శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి జపాన్‌కు బయల్దేరింది. ఈ క్రమంలో విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే ల్యాండింగ్ గేర్‌లో ఎడమవైపు ఉన్న ఆరు చక్రాల్లో ఒకటి ఊడి కిందపడిపోయింది. దీంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమానం లాస్ ఏంజెల్స్ లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. అదృష్టవశాత్తు విమానంలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. ఘటనపై ఎయిర్‌లైన్స్ సంస్థ కూడా స్పందించింది. ఇలాంటి సందర్భాల్లో సురక్షితంగా లాండయ్యేలా విమానాన్ని డిజైన్ చేసినట్లు వెల్లడించింది. అయితే, ఊడిన విమానం టైర్ శాన్ ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలోని పార్కింగ్ ప్రదేశంలో ఉన్న కార్లపై పడింది. దీంతో పలు కార్లు ధ్వంసమయ్యాయి.

## ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్

### సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్

న్యూ డిల్లీ మార్చ్ 8 (వెలుతురు): ప్రముఖ విద్యావేత్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుధామూర్తిని ఎగువ సభకు నామినేట్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ మేరకు సుధామూర్తికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. సుధామూర్తి రాజ్యసభకు నామినేట్ కావడం సంతోషకరమైన విషయమన్నారు. సామాజిక సేవలో సుధామూర్తిది స్ఫూర్తిదాయక ముద్ర అని కొనియాడారు. సామాజిక సేవ, దాతృత్వం, విద్య సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. సుధామూర్తి లాంటి వ్యక్తి రాజ్యసభలో ఉండటం నారీ శక్తికి ఒక శక్తివంతమైన నిదర్శనం అని కొనియాడారు. ఎగువ సభకు నామినేట్ అయిన సుధామూర్తికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.



## తాను పార్టీ మారడం లేదు..

### మాజీ మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్ మార్చ్ 8 (వెలుతురు):
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ మంత్రి మల్లారెడ్డి శుక్రవారం కలిశారు. మల్లారెడ్డితో పాటు ఆయన కుమారుడు భద్రారెడ్డి కూడా వెళ్లారు. లోక్‌సభ ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని భద్రారెడ్డి కేటీఆర్‌కు తెలిపినట్లు సమాచారం. మరో వైపు గురువారం సీఎం రేవంత్ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలవడంపై మల్లారెడ్డి కేటీఆర్‌కు వివరణ ఇచ్చారు.

తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి చెందిన కాలేజీ భవనాల కూల్చివేత అంశంపై కలిసినట్లు పేర్కొన్నారు. తాను పార్టీ మారడం లేదని మల్లారెడ్డి స్పష్టం చేశారు. గత నెలలో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ మల్కాజ్‌గిరి ఎంపీ స్థానానికి తన కుమారుడు భద్రారెడ్డి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపిన విషయం తెలిసిందే.



# 15-20 ఏళ్ల భారత్‌లో సుస్థిర ప్రభుత్వం

### ప్రతీ దేశం, ప్రతీ సమాజం భిన్నంగా ఉంటుంది

### విదేశాంగ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు):
భారతదేశంలో రాబోయే 15 లేదా అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు సుస్థిర ప్రభుత్వం ఉంటుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. దీర్ఘకాలిక రాజకీయ స్థిరత్వం ధైర్యంగా నిర్ణయాలు తీసుకునేందుకు సాయపడుతుందని చెప్పారు. భారత్-జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యంపై నిక్కీ ఫోరమ్‌లో జైశంకర్ మాట్లాడారు. 95 కోట్ల మంది పౌరులు ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కును వినియోగించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది మేలో భారతదేశం సార్వత్రిక ఎన్నికలకు వెళ్తోంది. ఎన్నికలకు ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వందశాతం మనకు 15 ఏళ్లు సుస్థిర ప్రభుత్వం ఉంటుంది. అది 20 లేదా అంతకన్నా ఎక్కువ కాలం కూడా ఉండవచ్చు అని జైశంకర్ అన్నారు. ప్రతీ దేశం, ప్రతీ సమాజం భిన్నంగా ఉంటుంది, భారతదేశానికి వర్తించేవి ఇతర దేశాలకు ఎల్లప్పుడు ఒకే విధంగా ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. రాజకీయాల్లో స్థిరత్వం లేకుండా, పార్లమెంట్లో మెజారిటీ లేకుండా ధైర్యంగా నిర్ణయాలు తీసుకోవడంలో పెద్ద తేడాను చూపిస్తుందని అన్నారు. సంస్కరణవాది, నిబద్ధతతో కూడిన నాయకత్వం, బలమైన రాజకీయ ఆదేశం, పార్లమెంట్‌లో మెజారిటీ ఉంటే సాహసోపేత నిర్ణయాలు తీసుకోవచ్చని అన్నారు. మేము గత 10 ఏళ్లుగా ఈ లక్షణాలను కలిగి ఉన్నాము, దానిని మేము కొనసాగిస్తామని చెప్పారు. రాజకీయ సుస్థిరత అంటే విధాన



స్థిరత్వం అని మంత్రి పేర్కొన్నారు. భారతదేశంతో బెట్ వేయాలని చూసే వారు వచ్చే 10 ఏళ్లలో భారత్ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని సూచించారు. ఒక ఏడాది తర్వాత ఎలా ఉంటుందో పెట్టుబడిదారుడికి తెలియకపోతే ఏ స్వదేశీ, విదేశీయుడైనా సంకోచిస్తాడని, కాబట్టి రాజకీయ స్థిరత్వం అనేది చాలా ముఖ్యమైన భాగం అని అన్నారు.

# భారత్ 'రూపాయి' ఇండోనేషియాలో చెల్లుబాటు

### భారత్, ఇండోనేషియా కేంద్ర బ్యాంకుల మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు):
అంతర్జాతీయ వాణిజ్యంలో స్థానిక కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు భారత్, ఇండోనేషియా కేంద్ర బ్యాంకుల మధ్య ఒప్పందం కుదిరింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్, బ్యాంక్ ఇండోనేషియా గవర్నర్ పెర్రీ వార్జియో ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం భారతదేశంలోని సంస్థలు, ఇండోనేషియాలోని సంస్థల మధ్య వ్యాపారం చేసేటప్పుడు భారతీయ రూపాయి, ఇండోనేషియా రూపాయికరెన్సీని ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం. రెండు దేశాల నుండి ఎగుమతిదారులు వారి స్థానిక కరెన్సీలో ఇన్వాయిస్ చేయవచ్చు. అలాగే దిగుమతిదారులు వారి స్థానిక కరెన్సీలో కూడా చెల్లించవచ్చు. ఉదాహరణకు, ఒక




ఇండోనేషియా సంస్థ భారతదేశానికి వస్తువులను ఎగుమతి చేయడానికి వారి కరెన్సీలో ఇన్‌వాయిస్‌ను పంపుతుంది. భారతదేశంలోని సంస్థలు రూపాయి కరెన్సీలో చెల్లింపులు చేయవచ్చు. ఇది జరిగితే ఇరు దేశాల కరెన్సీ బలపడుతుంది. డాలర్ల ద్వారా కాకుండా నేరుగా లావాదేవీ చేయడం ద్వారా ధర కూడా తగ్గుతుంది. వివిధ దేశాలతో ఇటువంటి ద్వైపాక్షిక సహకార ఒప్పందాలను కుదుర్చుకోవడానికి భారత్ నిరంతరం ప్రయత్నిస్తోంది. 2023 జూలై నెలలో %ఖాా×% మరియు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధ్య రెండు అవగాహన ఒప్పందాలు జరిగాయి. విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు తమ స్వదేశాలకు డబ్బు పంపేందుకు వీలుగా యూపీఐని వివిధ దేశాలకు విస్తరించేందుకు, లేదా ఇక్కడి నుంచి విదేశాలకు డబ్బు పంపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. UPI సింగపూర్, శ్రీలంక, UAE మొదలైన దేశాల చెల్లింపు వ్యవస్థతో అనుసంధానించబడింది. దీంతో తక్కువ ఖర్చుతో నగదు బదిలీ సాధ్యమవుతోంది.

# రష్యాకు అక్రమంగా యువకుల రవాణా

### మానవ అక్రమ రవాణా గుట్టురట్టు చేసిన సీబీఐ

న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు):
యువకులను రష్యాకు అక్రమంగా రవాణా చేస్తున్న రాకెట్‌పై దర్యాప్తునకు సంబంధించి రష్యాకు చెందిన క్రిస్టినా, రష్యాలో ఉన్న ఇద్దరు భారతీయులు సంతోష్, మహమ్మద్ మోయినుద్దీన్‌ల పేర్లను సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. లాభదాయకమైన ఉద్యోగాలు, విశ్వవిద్యాలయాలలో ప్రవేశాల వంటి ఆఫర్లను చూసి మోసపోయిన కొంతమంది భారతీయ జాతీయులు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో ప్రాణాలు విడిచారు. దీంతో ఈ మానవ అక్రమ రవాణా విషయం వెలుగులోకి వచ్చింది. ఎఫ్ఐఆర్‌లో 19 మంది, వీసా కన్సల్టెన్సీ సంస్థలను సీబీఐ నిందితులుగా పేర్కొంది. సీబీఐ పేర్కొన్న వారిలో ఢిల్లీ, ముంబై, థానే, హర్యానాలోని నాలుగు వీసా కన్సల్టెన్సీ ఏజెన్సీలు వాటి డైరెక్టర్లు.. హర్యానా, తమిళనాడు, కేరళ, మహారాష్ట్రలలో ఒక జంటతో సహా అనుమానిత ఏజెంట్లు ఉన్నారు. ఎఫ్ఐఆర్ ప్రకారం, భారతీయులను మెరుగైన ఉపాధి, అధిక జీతం వచ్చే ఉద్యోగాల సాకుతో రష్యాకు రవాణా చేసి మోసగించారని ఆరోపించారు. రష్యన్ ఆర్మీలో ఉద్యోగాలు, ఇతర అసైన్‌మెంట్ల సాకుతో భారతీయులను రష్యాకు అక్రమంగా రవాణా చేశారు. వారి నుంచి భారీ మొత్తంలో వసూలు చేశారని పేర్కొంది. ఈ ఏజెంట్లు భారతీయ విద్యార్థులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే విశ్వవిద్యాలయాలలో ప్రవేశం కల్పిస్తామని హామీ ఇచ్చి మోసగించారని, కానీ వారిని "అవాస్తవ" ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో ప్రవేశం కల్పిస్తున్నారని ఆరోపించారు. "రష్యా చేరుకున్నప్పుడు, ఈ భారతీయుల పాస్‌పోర్ట్‌లను రష్యాలోని ఏజెంట్లు తీసుకున్నారు. వారికి యుద్ధ పాత్రల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు రష్యన్ ఆర్మీ




యూనిఫాం అందజేస్తున్నారు. ఆ తర్వాత ఈ భారతీయ పౌరులు రష్యా-ఉక్రెయిన్ వార్ జోన్‌లోని ఫ్రంట్ బేస్‌ల వద్ద వారి ఇష్టానికి వ్యతిరేకంగా మోహరించారు. వారి జీవితాలను తీవ్ర ప్రమాదంలో పడేసారు" అని ఎఫ్ఐఆర్ పేర్కొంది. కొంతమంది మానవ అక్రమ రవాణా బాధితులు కూడా యుద్ధ ప్రాంతంలో తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీకి చెందిన ఒక ఏజెన్సీ దాదాపు 180 మందిని విదేశాలకు పంపిందని, వారిలో ఎక్కువ మంది విద్యార్థులను రష్యాకు పంపినట్లు అధికారులు తెలిపారు. అయితే వార్ జోన్‌లో ఎంతమందిని మోహరించారు అనేది ఇంకా తేలలేదు. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న రష్యన్ మహిళ క్రిస్టినా కాగా , ఈ రాకెట్‌లో ప్రమేయం ఉన్న ఇద్దరు భారతీయులు ప్రస్తుతం రష్యాలో ఉన్నారు. తమిళనాడుకు చెందిన సంతోష్, రాజస్థాన్‌కు చెందిన మహ్మద్ మొయినుద్దీన్ చిప్పా ఉన్నారు. గుర్తించిన ఏజెంట్లలో మహారాష్ట్రకు చెందిన నలుగురు, కేరళ, తమిళనాడుకు చెందిన ముగ్గురు చొప్పున ఉన్నారు. ఢిల్లీ, తిరువనంతపురం, ముంబయి, అంబాలా, చండీగఢ్, మదురై, చెన్నై తదితర ఏడు నగరాల్లోని 10కి పైగా ప్రాంతాల్లో గురువారం సీబీఐ సోదాలు నిర్వహించింది. బాధితులను విదేశాలకు పంపిన 35 ఉదంతాలను నిర్ధారించారు. 50 లక్షలకు పైగా డాక్యుమెంట్లు, ల్యాప్ టాప్‌లు, మొబైల్స్, డెస్క్‌టాప్‌లు వంటి ఎలక్ట్రానిక్ రికార్డులను స్వాధీనం చేసుకోగా, కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వారిలో ఢిల్లీకి చెందిన 24ఐ7 RAS ఓవర్సీస్ ఫౌండేషన్, దాని డైరెక్టర్ సుయాష్ ముకుట్, ముంబైకి చెందిన OSD బ్రోస్ ట్రావెల్స్ & వీసా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్ రాకేష్ పాండే, చండీగఢ్‌కు చెందిన అడ్వెంచర్ వీసా సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్ మంజీత్ సింగ్ కూడా ఉన్నారు. దుబాయ్ ఆధారిత బాబా వ్లాగ్స్ ఓవర్సీస్ రిక్రూట్‌మెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్ ఫైసల్ అబ్దుల్ ముతాలిబ్ ఖాన్ పేరును కూడా సీబీఐ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది.

### భారత్-చైనా పశ్చిమ సరిహద్దులో

# సైన్యం మోహరింపు

### 10,000 మంది సైనికులను మోహరించిన కేంద్రం

న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు):
చైనాతో వివాదాస్పద సరిహద్దును పటిష్టం చేసుకునేందుకు భారత్ సరికొత్త వ్యూహం రచించింది. భారత్-చైనా సరిహద్దులోని పశ్చిమ సరిహద్దులో 10,000 మంది సైనికులను సైన్యం మోహరించింది. అయితే దీనిపై ఆర్మీ అధికారులు అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఉత్తరాఖండ్ నుంచి హిమాచల్ ప్రదేశ్ వరకు చైనా సరిహద్దుల్లో ఈ సైనికులను మోహరించారు. భారత్-చైనా సరిహద్దులోని ఈ ప్రాంతంలో ఇప్పటికే 9000 మంది సైనికులు మోహరించారు. 532 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును భారత సైనికులు మరింత సురక్షితంగా ఉంచనున్నారు. ఈ ప్రాంతం గత దశాబ్దంలో భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు మరియు అభివృద్ధిని చూసింది. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని కూడా ప్రోత్సహించారు. 2020లో చైనాతో జరిగిన ఘర్షణలో కనీసం 20 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. భారత సైనికులు కూడా చైనాకు తగిన సమాధానం ఇచ్చారు. అయితే ప్రపంచంలో పరువు నష్టం జరుగుతుందనే భయంతో చైనా తన సైనికుల మరణాల సంఖ్యను వెల్లడించలేదు.

ఈ సంఘటన తర్వాత 2021 సంవత్సరంలో చైనాతో



సరిహద్దులో గస్తీ కోసం భారత్ అదనంగా 50,000 మంది సైనికులను మోహరించింది. ఈ సంఘటన నుండి భారతదేశం, చైనా సరిహద్దు ప్రాంతాల వెంబడి సైనిక సంబంధిత మౌలిక సదుపాయాలను పెంచాయి.

మరిన్ని దళాలను మోహరించడంతో పాటు తమ సరిహద్దుల వెంబడి క్షిపణులు, విమానాలను మోహరించాయి. 2020లో మనం ఎదుర్కొన్న ఇలాంటి పరిస్థితినే మనం ఎదుర్కొనే అవకాశం ఉందని, అందుకే అన్ని వేళలా యాక్టివ్‌గా ఉంటామని భారత రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనే ఇటీవల చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైనికుల మనోధైర్యాన్ని పెంచడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. భారత్‌పై చెడు దృష్టి సారించే ఎవరికైనా తగిన సమాధానం ఇవ్వడానికి వారు సమర్థులు.. సిద్ధంగా ఉన్నారు. జపాన్‌లో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ.. భారత్‌తో సుదీర్ఘకాలంగా కుదుర్చుకున్న లిఖితపూర్వక ఒప్పందాలను చైనా అనుసరించడం లేదని అన్నారు. గాల్వాన్ ఘటనను ఆయన ప్రస్తావించారు. అదే సమయంలో దీనికి బాధ్యుడిని చేసింది.

# సంపాదకీయం..

## అవినీతి నేతల పీచమణచాల్సిందే!

ఢిల్లీ లిక్కర్ కేసు చాలా నచిన్నది అంటూ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. కాళేశ్వరంలో అసలు అవినీతే జరగేలదని బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. ఎపిలో జగన్ అన్నిరంగాల్లో అవినీతికి తెరతీసారు. అయినా అవినీతికి తావులేకుండా అని మాట్లాడుతున్నారు. మిగతా రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో అవినీతి తారాస్థాయికి చేరింది. అవినీతి జరిగిందని చెబుతున్న కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిజెపి నేతలు ఇంచుమాత్రం కూడా చర్యలకు సిద్దంగా లేరు. అవినీతి నేతలను కాపాడుతూ వస్తున్నారు. ఇదో రకమైన అవినీతిగానే గుర్తించాలి. మోడీ అవినీతి చర్యలన్నీ కక్షసాధింపు చర్యలుగానే ఉన్నాయి. తనకు అనుకూలంగా లేని పార్టీల నేతల అవినీతినే భూతద్దంలో చూస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ , ఆయన కుటుంబ అవినీతి, జగన్ అవినీతిని పట్టించుకోవడం లేదు. మొత్తంగా దేశంలో ఇప్పుడు అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నది కేవలం రాజకీయనేతలు మాత్రమే. వారే అవినీతిలో కూరుకుపోతున్నారు. అధికారం చేపట్టిన ఏడాదిలోనే రాజమందిరాలు నిర్మించుకోవడం, కోట్లు కూడబెట్టడం, అక్రమాలకు పాల్పడడం చూస్తున్నాం. ఇలా అక్రమ సంపాదనలో మునిగి తేలుతూ ఎన్నికల్లో డబ్బులు పెట్టి ఓట్లను కొల్లగొడుతూ అధికారం చేజారకుండా చూసుకుంటున్నారు. ఒకరని చెప్పడానికి లేదు. అన్నీ ఒకే తాను ముక్కలు. అక్రమాలపై నిలదీస్తే ..ఎదరుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. మోడీ అక్రమాల గురించి ఆధారాలు ఉంటే నిలదీయాల్సిందే. బిజెపి నేతల అక్రమాలు ఉన్నా నిలదీయాల్సిందే. సోషల్ మీడియా ప్రస్తుతం చురుకుగా ఉంది. చీమ చిటుక్కుమన్నా..కోడై కూస్తోంది.ఈ క్రమంలో ఎవరి అక్రమాలను వేలెత్తి చూపినా..వాటి నుంచి బయటపడేందుకు విచారణలను ఎదర్కోవాలి. కడిగిన ముత్యంలా బయట పడాలి. అంతేగానీ ఇడి,సిబిఐ,ఐటిలను తిడుతూ..అధికార పార్టీ బిజెపిపై దండెత్తడం ద్వారా లేదా, ఎదురుదాడి విమర్శలు చేయడం ద్వారా ఎవరు కూడా తమ అక్రమాలను కప్పి పుచ్చుకోవడం కుదరదు. గతేడాది కర్నాటకలో ఓ బిజెపి ఎమ్మెల్యే తనయుడు లక్షలు లంచంగా తీసుకుంటూ అడ్డంగా దొరికి పోయాడు. అక్కడ పర్సంటేజీ ప్రభుత్వం అన్న ప్రచారం రావడంతో ప్రజలు బిజెపిని ఓడించి వాతలు పెట్టారు. మీడియా ఏకి పారేసింది. బిజెపిని తూర్పారా బట్టింది. అలాగే ఎపి సిఎంగా ఉన్న జగన్ తన తండ్రి అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని చేసిన అక్రమాలకు జైలులో ఉండివచ్చాడు. ఆ కేసులేమీ తొలగిపోలేదు. ఎప్పటికైనా విచారణ ఎదుర్కోవాల్సిందే. బెయిల్‌పై ఉంటూ పాలన చేస్తున్నారు. తెలంగాణలో కూడా కెసిఆర్ అవినీతి మర్రి ఊడలా పాకింది. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేశారు. వస్తున్న విమర్శలను పట్టించుకోలేదు. కేంద్రం కూడా చర్యలు తీసుకోలేదు. అందుకే ప్రజలు కెసిఆర్‌ను పక్కన పెట్టారు. అయినా ఇప్పటికీ మేకపోతు గాంభీర్యంతో కొత్తగా వచ్చిన ప్రభుత్వంపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇకపోతే లాలూ ప్రసాద్ యాదవ్, తృణమూల్ మంత్రులు, ఆప్ నేతలు అంతా కూడా అక్రమ సంపాదలో దొరికిన వారే. లిక్కర్ స్కామ్‌లో ఇంకా నేరం రుజువు కాలేదు. అయితే ఆరోపణలు మాత్రమే వస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను విచారణకు పిలిస్తే తాను మహిళను అంటూ వాదిస్తున్నారు. సుప్రీంలో కేసు వేసి విచారణ నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారు. అయినా సిబిఐ మరోమారు విచారించేందుకు రంగం సిద్దం చేశారు. అయినంత మాత్రాన ఇడినో, సిబిఐనో విమర్శించడం తగదు. ఇలాంటి చర్యలతో కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని లొంగ తీసుకోవడం కుదరదని బీజేపీ తెలుసుకోవాలంటూ కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె అహంకారాన్ని బయటపెడుతున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగాడుతూనే ఉంటామని ప్రకటించిన నేపథ్యంలో..దానిని వదులుకోమని ఎవరూ చెప్పడం లేదు. దేశ అభ్యున్నతి కోసం గొంతెత్తాల్సిందే. బిజెపి అవినీతిని కూడా ఎండగట్టాల్సిందే. అయితే తమ అవినీతి గురించి మాత్రం మాట్లాడవద్దంటే కుదరదని కవితమ్మ తెలుసుకోవాలి. తనపై వచ్చిన కేసులను తెలంగాణతో ముడిపెట్టి.. తెలంగాణ తలవంచబోదని చెప్పడంలో అహంకారం తప్ప అర్థం లేదు. తెలంగాణ యావత్తుకు కవిత ప్రతినిధి ఏమీ కాదు. తెలంగాణ తలవంచదు కనకనే పోరాటం చేసింది. అందుకే కెసిఆర్ అహంకారన్ని దించేసింది. కేసులు ఎదుర్కోవడం వేరు..అధికార బిజెపిని నిలదీయడం వేరు. ఈ రెండు విషయాలు వేర్వేరని కవిత గుర్తించాలి. అవినీతి కేసులో విచారణ వేరు..రాజకీయ పోరాటం వేరు. లిక్కర్ స్కామ్ బయటకు వచ్చినప్పుడే కవిత అరెస్ట్ తప్పదన్న సంకేతాలు వచ్చాయి. నిజానికి లిక్కర్ స్కామ్ విచారణకు ..విమర్శలకు పొంతన లేదు. ఈ విషయం బిఆర్ఎస్ నేతలు మరోలా మాట్లాడుతున్నారు. నిజానికి కవిత తనకు ఎలాంటి సంబంధంలేదని..కడిగిన ముత్యంలా వస్తే తప్పులేదు.ఆమెకు జనం బ్రహ్మరథం పడతారు. నిజానికి ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు తెలుగు రాష్ట్రాలనే కాదు.. యావత్ దేశాన్నే కదిలిస్తోంది. ఇదే కేసులో ఏపీకి చెందిన వైఎస్ఆర్ సీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు రాఘవరెడ్డి ఇప్పటికే అప్రూవర్‌గా మారారు. దీంతో ఏపీలో కూడా దీనిపై చర్చ సాగుతోంది. వైసీఆర్ సీపీ సైతం ఆచితూచి స్పందిస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఇప్పటి వరకు ఈ అంశంపై స్పందించనేలేదు. నిప్పులేనిదే పొగరాదు. ఈ విషయం కవితకు తెలియంది కాదు. ఇప్పటికే ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారితో, విచారణను ఎదుర్కొంటున్న వారితో వివరాలను రాబట్టిన తరవాతన ఇడి కవితకు నోటీసులు ఇచ్చింది. ఇది గమనించి మాట్లాడాలి. ఇలా ఒక్క కవిత కేసే కాదు...కాళేశ్వరం, మిషన్ భగీరథ, చేపలు, గొర్రెల పథకాల్లో అవినీతి కంపు కొడుతోంది. అవినీతికి ఎవరు పాల్పడినా శిక్షార్హులే. అవినీతిని చీల్చి చెండాడాల్సిందే. అప్పుడే సమాజం బాగుపడుతుంది.

## అదుపు తప్పుతున్న నిత్యావసర ధరలు

దేశంలో ప్రభుత్వాలు అచేతనంగా ఉన్నాయా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. ఈ దేశంలో ఏం జరిగినా పట్టించుకోని రీతిలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా..ఎక్కడ లోపం ఉందో గుర్తించడం లేదు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. అయితే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా పరుగులు పెడుతున్నాయి. ఉల్లిపాయలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. దిగుమతుల కారణంగానే ఇలా జరుగుతోందని మహారాష్ట్రలో రైతులు ఆందోళనలకు దిగారు. ఉల్లిపాయలకు గగిట్టుబాటు ధరలు లేవని కర్నూలు జిల్లాలో ఆందోళనలు చేస్తూనే ఉంటారు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మిర్చికి గిట్టుబాటు ధరలు రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు తదితర జిల్లాల్లో ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. పసుపు ధరలు గిట్టుబాటు కావడం లేదని నిజామాబాద్ తదితర జిల్లాల్లో రైతులు ఆందోళన చేస్తున్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, దేశానికి అసవరమైన ఉత్పత్తులను పెంచే ప్రయత్నాలు చేయడం లేదు. దేశంలో వరి విపరీతంగా సాగవుతున్నా బియ్యం ధరలు తగ్గడం లేదు. గిట్టుబాటు ధరలు లేవని రైతులు అంటుంటే మార్కెట్లో మాత్రం ధరలు విపరీతంగా



పెరిగి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. లోపం ఎక్కడో పాలకులు గుర్తించడం లేదు. ప్రజలకు నిత్యావసరాలను తక్కువ ధరలకు అందించే ఏర్పాట్లు చేయడం లేదు. మన వ్యవసాయ భూమలును మన ప్రజలకు అవసరమైన పంటలు పండించేలా మార్చడం లేదు. దేశానికి సమగ్ర వ్యవసాయ విధానం లేకపోవడం వల్లనే ఇలాంటి దుష్ఫలితాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్యాస్ ధరలను పెంచి వంటింట్లో అమ్మకు సెగ పెట్టారు. నిత్యావ సర ధరలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

రైతులకు సకాలంలో విత్తనాలు, యూరియా అందడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. మన నేలలు నూనెగింజలకు అనుకూలంగా ఉన్నా నువ్వులు, వేరుశనగ, కుసుమ, పొద్దు తిరుగుడు పంటలను ప్రోత్సహించడం లేదు. వీటిని ప్రోత్సహించి రైతులకు చేదోడు వాదోడుగా ఉండాల్సన ప్రభుత్వాలకు ప్రణాళిక లేకుండా పోయింది. అదే పనిగా దిగుమతుల మీద ఆధారపడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. కృత్రిమ కొరత సృష్టించి అందినకాడికి దండుకుం టున్నారు వ్యాపారులు. నిత్యావసరాల ధరలు అమాంతం పెరిగిపోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయాలను సీరియస్‌గా తీసుకోవాలి. ప్రజలను దోచుకుంటున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

# మహిళల్లో ఆర్థిక స్వావలంబన ముఖ్యం

యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ....అన్న ఆర్యోక్తిని మననం చేసుకోవడం నిరంతరంగా సాగాలి. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందుకొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజి స్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమేకాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మీ దేవి అచంచలయై నిలబడుతుంది. 1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతేకాదు, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం అంటే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2024 థీమ్ ఇన్‌స్పైర్ ఇంక్లూజివ్ ..ఆర్థిక విధాన రూపకల్పనకు సంబంధించి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మహిళలను ఆర్థికంగా భాగస్వాములుగా ఎలా చేయవచ్చో థీమ్ హైలైట్ చేస్తుంది. భవిష్యత్ వైపు అడుగులు వేయాలంటే మహిళలు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. విప్లవాత్మక మార్పుల కోసం అడుగు వేయాలని తెలిపింది. మహిళల పురోగతిని నిరోధించే సాంస్కృతిక, చారిత్రక, సామాజిక-ఆర్థిక అవరోధాల అడ్డును తొలగించాలనేది ఈ థీమ్ ముఖ్య ఉద్దేశ్యం.స్త్రీలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పొందాలంటే ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా దిగువ, మధ్యతరగతి స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యతను కలిగించాలి. వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ బడ్జెట్, పొదుపు, ఆదాయం తెచ్చే పెట్టుబడి... వీటి గురించి అవగాహన ఉండాలి. 'మీ జీవితం మీ చేతుల్లో ఉండాలంటే' మీ దగ్గర ఎంత డబ్బు ఉండాలి... అందుకు ఏమి చేయాలో తెలుసుకోవాలి. సొంత ఆస్తి, స్వీయపేరు మీద పాలసీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, షేర్లు, ఎమర్జన్సీ ఫండ్ కలిగి ఉండటం, డిజిటల్ పరిజ్ఞానం పొంది ఉండటం? అంటే ఆర్థిక లావాదేవీలు ఫోన్‌మీద, కంప్యూటర్ మీద చేయగలిగి వేగంగా పనులు నిర్వర్తించ గలగడం.

కుటుంబ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అనుకుంటే కుటుంబంలో కీలకమైన వాటాదారైన స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే దేశ సమృద్ధి అంతగా పెరుగుతుంది. ఉమెన్స్ డే సందేశం అదే. స్త్రీలు సాధికారత ఎప్పుడు పొందుతారంటే ఆర్థికంగా వారు స్వేచ్ఛ పొందినప్పుడు. స్త్రీలకు సామాజికంగా, కుటుంబ పరంగా హక్కులు ఉంటాయి. అయితే ఆ హక్కులను దక్కించుకోవాలంటే వారికి ఆర్థిక ఆత్మవిశ్వాసం ఉండాలి.'ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టడానికి' అనుకునే తల్లిదండ్రులు, భర్త సంపాదన వల్ల



మాత్రమే ఆమె బతకాలనుకునే తల్లిదండ్రులు ఆమె చదువును నిర్లక్ష్యం చేయడం గ్రామీణ భారతంలో నేటికీ జరుగుతూనే ఉంది. ఆడపిల్లకు ఆస్తిపాస్తులు ఇచ్చినా చదువు వల్ల వచ్చే, ఆమెకై ఎంచుకునే ఉపాధి నుంచి వచ్చే సంపాదన కలిగించే ఆత్మవిశ్వాసం వేరు.

స్త్రీలను 'అదుపులో ఉంచడం' అంటే వారిని ఆర్థిక వనరుల నుంచి దూరంగా పెట్టడమే. కుటుంబపరంగా, సామాజికంగా తన జీవితం ఏ విధంగా గడవాలని స్త్రీ ఆశిస్తుందో ఆ నిర్ణయాన్ని వెల్లడించే శక్తి ఆర్థిక స్వావలంబన వల్ల కలుగుతుంది. స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆకాంక్షలకు సమాజం ఆమోదం తెలపాల్సిందే. ఒక స్త్రీ అంటప్రెన్యూర్ కావాలను కున్నా, పెద్ద పెద్ద సంస్థల్లో నాయకత్వ స్థానానికి ఎదగాలనుకున్నా, కాన్పు సమయంలో బ్రేక్ తీసుకుని నాలుగైదేళ్ల తర్వాత తిరిగి తన ఉద్యోగం చేయాలని అనుకున్నా, పెళ్లి తర్వాత పై చదువులకు వెళ్లాలను కున్నా, గృహిణిగా ఉంటూ ఇంటిపట్టునే ఏదైనా పనిచేసి సంపాదించాలనుకున్నా వారికి అడ్డుగా నిలవకపోవడమే చేయవలసింది. ఒక అధ్యయనం ప్రకారం స్త్రీలు తమ సంపాదనలో 90 శాతం కుటుంబం కోసం ఖర్చు పెడతారు. పురుషులు నలభై,యాభై శాతం ఖర్చు పెడతారు. స్త్రీలు సాధికారత పొందడం అంటే తాము ఏం చేసినా పడి ఉంటుందనే భావన నుంచి పురుషులను బయట పడేయడం అని అర్థం చేసుకోవాలి.

# మహిళలపై అత్యాచారాలకు అడ్డుకట్ట ఏదీ?

అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఏటా జరుపుకుంటున్నా.. వారి గురించి ఘనంగా చెప్పుకుంటున్నా దేశ వ్యాప్తంగా మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, హింస బాగా పెరిగాయి. ప్రతిరోజూ దేశంలో ఏదో ఒక మూల మహిళలపై అత్యాచారం, హింస, దాడులు, హత్యలు జరుగుతు న్నాయి. ఇండ్ల దగ్గర నుంచి వసతి గృహాల వరకు ఆడపిల్లలను లైంగిక అవసరాలకు వాడుకొనే వికృత స్థితి వ్యాపించింది. అత్యాచారం, అక్రమ రవాణా, హత్యలు సాధారణ విషయాలైపోతున్నాయి. దేశంలో నెలకొన్న పరిస్థితులు మహిళలు, పిల్లల జీవితాలకు భద్రత లేకుండా చేస్తున్నాయి. దేశంలో మహిళలు, బాలికలు ముఖ్యంగా దళిత బాలికలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వీటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పని ప్రదేశాల్లో శ్రామిక మహిళలు వివక్ష, వేధింపులకు గురవుతు న్నారు. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు గుర్తింపు, సమాన వేతనాలు, సమాన హక్కుల కోసం, మహిళలపై అత్యాచారాలు, హింసను అరికట్టడం, నేరస్థులకు కఠిన శిక్షలు అమలు చేయ డంలో విఫలమైనందకు పాలకులు సిగ్గు పడాలి. మహిళలపై హింసకు పాల్పడ్డవారిని శిక్షించటానికి బదులు, ఇటువంటి ఆంక్షలతో మహిళలకే శిక్ష విధిస్తున్నారు. బేటీపడావో,..బేటీ బచావో నినాదాం వినడానికే పరిమితం అయ్యింది. మహిళా సాధికారత గురించి చెప్పడమే తప్ప అవకాశాలు రావడం లేదు. పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం వచ్చి ఐదేండ్లు దాటిపోయినా కనీసం ప్రభుత్వ రంగంలోనైనా ఈ చట్టం సరిగ్గా అమలు కాకపోవటం అన్యాయం. ఒకప్పుడు మహిళ అంటే వంటింటికే పరిమితమన్న భావన అందరిలోనూ ఉండేది. కానీ నేడు ఎందులోనూ తీసిపోమంటూ మహిళామణులు ముందుకు దూసుకెళ్తున్నారు. పలురంగాల్లో ప్రతిభను కనబరుస్తూ అద్భుతాలు సృష్టిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయాల్లో రాణిస్తూ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోస్తున్నారు. అయినా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలకు పరిష్కారం కరువైంది. ఇంటి పని, వంట పని, గృహ నిర్వహణ, పెద్దల, పిల్లల, సంరక్షణ, నీళ్ళు, వంట చెరుకు తీసుకురావటం మొదలైన పనులతో మహిళలు రోజు మొత్తం శ్రమిస్తున్నారు. భారతదేశంలో మహిళలు తమ ఇల్లు,



పిల్లలు, పెద్దల కోసం చేస్తున్న జీతభత్యంలేని శ్రమ విలువ కట్టలేం. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని రైతు, వ్యవసాయ, గ్రామీణ కార్మికకుటుంబాల్లోని స్త్రీలు వీటితో పాటు పశువుల పెంపకం, వ్యవసాయ పనులు కూడా చేస్తారు. మంచినీరు, వంట చెరకు, పిల్లలు, వృద్ధుల సంరక్షణా కేంద్రాలు, ఆరోగ్య వసతులు అందుబాటులో లేకపోవడంతో ఈ మొత్తం బాధ్యత, పనులు ఆడవారి మీదే పడుతున్నాయి. ఇన్ని బాధ్యతలు మోస్తున్నా వారిని మనం పనివస్తువుగా చూడడం సిగ్గుచేటు. రావటంతో వారి సమయం, శక్తి మొత్తం ఈ వేతనం లేని శ్రమకే వెచ్చిస్తున్నారు. ఇటువంటి వేతనంలేని సంరక్షణ పనుల కోసం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు రోజులో 5 గంటలకు పైగా వెచ్చిస్తున్నారు. వీటన్నిటితో పాటు పని ప్రదేశాలలో శ్రామిక మహిళలు వేతనాలు, సర్వీసు కండీషన్లు, గౌరవం, పదోన్నతుల విషయంలో తీవ్ర వివక్షకు, అవమానాలకు గురవుతున్నారు. పని భారం కారణంగా అత్యధిక మంది మహిళలు తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగాలు వదిలేస్తున్నారు.

మన దేశంలో సగం మంది మహిళలలో అత్యధిక మంది సంరక్షణ, సేవ పనులు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ, అను బంధ పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు మొదలైన స్కీమ్ వర్కర్లను ప్రభుత్వం కార్మి కులుగా గుర్తించటం లేదు. ఇక అత్యాచార దోషులను శిక్షించ డానికి బదులు దోషులతో మననేతలు అంటకాగుతున్నారు. చివరికి 3,4 ఏండ్ల పసిపిల్లలను కూడా వదలటంలేదు. ఆడవారు ఏ రకమైన బట్టలు ధరించాలి, ఎవరితో మాట్లాడాలి, ఎక్కడికి వెళ్లాలి అనే విషయాలపై ఆంక్షలు విధిస్తున్నారు. ఇంటిని చక్క దిద్దుకుంటునే ఉద్యోగ భాధ్యతలు నిర్వహిస్తోంది. పొలంలోనే కాదు.. సమస్యలపై పోరాటల్లోనూ అగ్రభాగాన నిలుస్తోంది. రంగం ఏదైతేనేమీ అన్నింటా తనదైన ముద్ర వేస్తోంది. ప్రస్తుత సమాజంలో రాజకీయాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు. పొలిటి కల్‌లో కీలకమైన పదవులను అలంకరిస్తూ శాసిస్తున్నారు. ఆత్మ విశ్వాసంతో ముందుకు పోతూ అన్ని రంగాల్లో ఉనికి చాటు తున్నారు. అయితే ఇప్పటికీ మహిళల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది.రోజురోజుకూ మహిళలపై వేధింపులు పెరిగిపోతున్నా మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం లేదు. తల్లి దండ్రులతో పాటు సమాజంలో ఆడ పిల్లలపై వివక్ష కొనసాగు తూనే ఉంది. ఈ వివక్షను పారద్రోలిన నాడే నిజమైన మహిళా దినోత్సవంగా గుర్తించాలి.

# ఎన్‌డిఎ బలోపేతం లక్ష్యంగా బిజెపి కృషి

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్‌డిఎను బలోపేతం చేసే దిశగా బిజెపి కృషి చేస్తోంది. ఆయా రాష్ట్రాల్లో బలం పెంచుకోవడం కోసం కొత్త మిత్రులను చేర్చుకుంటోంది. పాత మిత్రులను దగ్గరకు తీసుకుంటోంది. 400 సీట్లు లక్ష్యమని చెబుతున్న క్రమంలో ప్రాతినిధ్యం లేని రాష్ట్రాల్లో బలం కోసం పట్టుదలగా ఉంది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో అభ్యర్థులను ప్రకటించడంతో పాటు... ఆగ్రహించిన నేతలను బుజ్జగించి దారికి తెచ్చుకుంటోంది. ప్రధానంగా దక్షిణాదిలో సీట్లు ప ఎంచుకోవాలని చూస్తోంది. పొత్తులు కుదుర్చుకుని మళ్లీ పాత మిత్రులను ఏకతాటిపైకి తెచ్చి బలాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కి నాయకత్వం వహిస్తున్న భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో 400 సీట్లు సాధించాలన్న పట్టుదలతో ఉంది. ఇప్పుడు ఈ నినాదాన్ని ఎన్నికల ఫలితాల్లోకి అనువదించడానికి తూర్పు నుండి పడమర, ఉత్తరం నుండి దక్షిణం వరకు సమీకరణాలను సెట్ చేయడంలో పార్టీ బిజీగా ఉంది. బీహార్‌లో నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ , ఉత్తరప్రదేశ్‌లో జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్, హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని కర్ణాటకలో జనతాదళ్ సెక్యులర్ ఎన్‌డిఎలోకి తిరిగి వచ్చిన తర్వాత కొంత బలోపేతం అయ్యింది. ఇప్పుడు తాజాగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి బీజేపీ మిత్రులను చేరదీస్తోంది.

చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ, ఒడిశా నుంచి అధికార పార్టీలో చేరనున్న నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ పై చర్చలు జోరందుకున్నాయి. ఈమేరకు ఢిల్లీ వేదికగా జరిగిన చర్చలు ఫలించాయి. 2018లో ఏపీకి నిధుల అంశంలో ఎన్డీయేతో విభేదించి చంద్రబాబు నాయుడు కూటమి నుంచి బయటకు వచ్చారు. ఆ తర్వాత ఈ రెండు పార్టీల మధ్య తీవ్ర స్థాయిలోనే మాటల యుద్ధం జరిగింది. తామైతే మిత్రుల్ని వదులుకోలేదని.. టిడిపి తొందరపడిందని ఎన్‌డిఎ నేతలు చెబుతూ వచ్చారు. ఇక, తాజాగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ, పాత మిత్రుల మధ్య పొత్తు మళ్లీ దాదాపుగా ఖరారు అయ్యింది. ఇప్పుడు సీట్ల పంచాయితీ తేలాల్సి ఉంది. బీహార్‌లో బీజేపీ తొలి విజయం సాధించింది. ప్రతిపక్షాల ఐక్యత సాధనకు రూపశిల్పి అయిన నితీష్ కుమార్ పార్టీ ఇండియా విపక్ష కూటమికి దూరమై తిరిగి ఎన్‌డిఎలోకి



వచ్చింది. యూపీలో, పశ్చిమ యూపీ రాజకీయాలపై మంచి ప్రభావం చూపిన ఆర్ఎల్‌డీ కూడా ఎన్డీయేలో చేరగా, కర్ణాటకలో జేడీఎస్‌ను ఏకతాటిపైకి తీసుకురావడంలో బీజేపీ కూడా విజయం సాధించింది. ఇది ఎన్డీయేలోకి వచ్చే పార్టీల వ్యవహారం. చిన్న స్థాయిలో కూడా ఇతర పార్టీలకు చెందిన నేతలను తమ గూటికి చేర్చుకునేందుకు బీజేపీ రాష్ట్ర స్థాయిలో స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. మహారాష్ట్ర నుంచి అరుణాచల్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు వరకు చాలా మంది ఇతర పార్టీల నేతలు ఇటీవలి కాలంలో బీజేపీలో చేరారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ కాంగ్రెస్‌ను వీడగా, పశ్చిమ బెంగాల్‌కు చెందిన తపస్ రాయ్ టీఎంసీని వీడి బీజేపీలో చేరారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని నలుగురిలో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, బీహార్‌లో ఆర్జేడీ, అరడజనుకు పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇప్పటివరకు బీజేపీలో చేరారు. గుజరాత్‌లో కాంగ్రెస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అర్జున్ మోద్వాడియా, మాజీ ఎమ్మెల్యే అంబరీష్ దేర్, తమిళనాడులో 16 మంది అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు బీజేపీలో చేరారు. ఎన్డీయే నుంచి వైదొలిగిన పార్టీలు తిరిగి వస్తున్నట్లే పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్ పునరాగమనంపై చర్చ సాగుతోంది. తెలంగాణ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ నేతృత్వంలోని భారత రాష్ట్ర సమితి లేదా బీఆర్ఎస్ కూడా బీజేపీతో చేతులు కలుపుతుందనే చర్చ జరుగుతోంది. అయితే ఎన్డీయేలోకి తిరిగి వస్తారన్న ఊహాగానాలను అకాలీదళ్ నేతలు కొట్టిపారేస్తున్నారు. యూపీలో ప్రతిపక్ష సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ విప్‌గా ఉన్న మనోజ్ పాండే, పవన్ పాండే, పూజా పాల్ సహా ఏడుగురు ఎమ్మెల్యేలు, హిమాచల్‌లో కాంగ్రెస్‌కు చెందిన రాజేంద్ర రాణాతో సహా ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీ అభ్యర్థికి అనుకూలంగా క్రాస్ ఓటు వేశారు. వీరంతా కూడా బీజేపీలో చేరతారనే చర్చ సాగుతోంది. కేరళలో ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ ఆంటోనీ తర్వాత ఇప్పుడు మరో మాజీ సీఎం కరుణాకరన్ కూతురు పద్మజ వేణుగోపాల్ కూడా బీజేపీలో చేరారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఎన్‌డిఎ బలం పెరిగిందనే చెప్పాలి.

# కండ్లకోయ - మేడ్చల్‌లో జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**



**కూకట్‌పల్లి, వెలుతురు:**
నేడు మేడ్చల్‌లో సాయంత్రం 4 గంటలకు జరగనున్న మల్కాజ్ గిరి పార్లమెంటు స్థాయి బహిరంగ సభ, మరియు కండ్లకోయ ఐటీపార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నందున కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు.

# భారతీయ జనతా పార్టీ నవాబుపేట్ గ్రామ బూత్ అధ్యక్షులుగా చక్రంపల్లి లక్ష్మన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
భారతీయ జనతా పార్టీ నవాబుపెట్ గ్రామ బూత్ అధ్యక్షులుగా చక్రంపల్లి లక్ష్మన్ ఏకగ్రీవంగా



ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి చేవెళ్ల నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ సింగాపూరం రమేష్ జిల్లా కార్యదర్శి సారా జగన్,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పత్తేపురం ప్రభాకర్ రెడ్డి మండల సోషల్ మీడియా కన్వీనర్ శివప్రభు మరియు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్త్రీ లేకుండా సృష్టి లేదు మహిళలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలి...!!

**మోమిన్ పేట్ సీఐ ఆంజనేయులు...!!**

**వికారాబాద్,వెలుతురు న్యూస్:**
మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఆంజనేయులు తెలియజేశారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం



వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్‌లో నవాబుపేట్,మోమిన్ పేట్,మర్పల్లి ఠాణాలల్లో పనిచేస్తున్న మహిళ సిబ్బందిని శాలువా కప్పి ఘనంగా సీఐ ఆంజనేయులు సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ శక్తి సామర్థ్యంలో, అభివృద్ధిలో నిర్ణయాలలో ఆదర్శవంతంగా కీర్తించబడే మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, అనేక విలువలతో విభిన్న రంగాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం అహర్నిశలు కృషి చేస్తూ మేలైన విజయాలను సొంతం చేసుకుంటున్నారని చెప్పారు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు భరత్ భూషణ్,అరవింద్,శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పర్వదినం

**రామన్నపేట యాదాద్రి జిల్లా,వెలుతురు న్యూస్:**
మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా రామన్నపేట మండలం కోమ్మాయిగూడెం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో కోమ్మయిగూడెం భక్తులు చిన్న పెద్ద అనే తేడా లేకుండా



శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో దీక్షలు రాత్రి జాగారాలు పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మ శుద్ధిని పరివర్తన కలుగుతాయని భక్తులు శివరాత్రి పండుగను జరుపుకుంటారు. ప్రజలు దేవుని కరోనా కటాక్షాలు చూపాలని కోరుకుంటారు.



**అనాజ్‌పూర్ వెలుతురు మార్చి 08:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అనాజ్ పూర్ గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన హోమం మరియు అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి లాస్యరెడ్డి దంపతులు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు..





## ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్ మహిళలకు

# అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ సోదరి మణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- ఒక సమాజ వికాసానికి నిజమైన కొలమానం
- ఆ సమాజంలోని మహిళాభివృద్ధి
- ఈ మహిళ దినోత్సవం రోజున మహిళలందరికి కుట్టు మిషన్స్ పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉంది
- సిద్దిపేట నియోజకవర్గంలో 2200మందికి ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చాము

**సిద్దిపేట టౌన్, వెలుతురు మార్చ్08:**
సిద్దిపేట బాబు జగజీవ్ భవన్ లో సిద్దిపేట అర్బన్ నంగునూర్ మండలం లోని శిక్షణ పొందిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ లు పంపిణి చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట ప్రజల ప్రేమ నాకు బలం శక్తి సిద్దిపేట ను అన్నింటిలో ఆదర్శంగా నిలిపాం..
నంగునూర్ మండలం సిద్దపేట రూరల్ అర్బన్ మండలం చిన్నకోడూరు మండలం నారాయణ రావు పేట మండలం లో వివిధ గ్రామాల్లో గత 6 నెలల క్రితం రెండు బ్యాచ్ లుగా మీ గ్రామాల్లో ఉచితంగా శిక్షణ ఇప్పించాను
ఉచితంగా శిక్షణ ఇచ్చినం ఉచితంగా కుట్టు మిషన్స్ ఇస్తున్నాము
సిద్దిపేట ఆడపడుచులు ఆర్థికంగా ఎదగాలి మీ స్వంత కాళ్ళ మీద మీరు నిలబడాలి అన్నది నా తపన
ఆర్థికంగా చేయూత అందించాలని నా ఉడుతా భక్తి సహాయం మీకు చేస్తున్న మహిళల కోసం గత ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసింది.
మహిళలకు కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాం అని కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ ఆరోగ్య మహిళా ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులకు బాలింతలకు శిశువులులకు ప్రతి రోజు పాలు గుడ్లతో కూడిన పోషకాహారాన్ని ప్రభుత్వం అందించాము గర్భిణి స్త్రీలు ఆస్పత్రులకు వచ్చిపోడానికి అమ్మఒడి వాహనాల ద్వారా ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించాం. కేసీఆర్ కిట్స్‌తో గర్భిణులకు ఆర్థికంగా సాయం అందించాము ఆర్థికంగా మిమ్మలని బలోపేతం చేసేది కావున మహిళ దినోత్సవ రోజున పంపిణీ చేస్తున్నాం ప్రభుత్వం చేసేది కాకుండా నా వంతుగా మహిళలకు ఋతు ప్రేమ కార్యక్రమం నిర్వహించాం ఎన్నికలు ఉన్న లేకున్నా మీ కుటుంబ సభ్యునిగా మీకోసం పనిచేస్తున్న కంపెనీలకు ఉద్దేర పెట్టీ మీకోసం మిషన్లు పంపిణీ- మహిళల కోసం గత ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసింది చేస్తున్న
సిద్దిపేట ఆదర్శంగా ఉండాలని నా ఆలోచన రాష్ట్రం అంతా నీళ్ళు లేక బోర్లు ఎండిపోతాన్నాయి
కాళేశ్వరం తో చెరువులు కుంటలు కళకళలాడుతున్నాయి మీ ప్రేమ ఆశీర్వాదం ఎప్పటికీ ఇలాగే ఉండాలి
ఎస్టీ బీసీ విద్యార్థినుల కోసం డిగ్రీ గురుకుల కాలేజీలను ప్రారంభించాం సిద్దిపేటలో మహిళ గురించి అనేక కార్య క్రామాలు చేసిన భరోసా సెంటర్ ఏర్పాటు స్నేహిత సఖి సెంటర్ రూతు ప్రేమ 5కోట్ల తో మహిళా భవనము ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసినం సిద్దిపేట జిల్లా గోదావరి జలాలు సిద్దిపేట లు రైలు కళ నెరవేర్చినం సిద్దిపేట ను విద్యా హబ్ గా చేసుకున్నాము మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల పాలి టెక్నీక్ కళాశాల లు ఇలా ఎన్నో ఏర్పాటు చేసుకున్నాము.





# పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక భరోసా కళ్యాణ లక్ష్మి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**- గతంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారు కెసిఆర్**

**- కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తా అని ఇంత వరకు అమలు చెయలేదు**

**సిద్దిపేట టౌన్, వెలుతురు మార్చ్08:**
సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 59జీవో పట్టాల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక భరోసా ఆర్థిక చేయూత కళ్యాణ లక్ష్మి పథకం కెసిఆర్ నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారు కెసిఆర్ గారు ఎన్నికల హామీ లో ఇవ్వలేదు అయిన పథకాన్ని అమలు చేసాము కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తా అన్నారు మేము ఎన్నికల్లో చెప్పకున్న పథకాన్ని అమలు చేసాము మీరు ఎన్నికల్లో మాట ఇచ్చారు మాట తప్పకుండ తులం బంగారం ఇవ్వాలి 59జీవో కింద పట్టా తీసుకోబోతున్న వారు మీ ఆస్తి కి మీరు హక్కు దారులు ఓనర్స్ ఈ సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండల 50 మందికి 59జీవో పట్టాలు 29మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి చేసారు.





## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు**

**సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము.**

**జమ్మికుంట మండలం వెలుతురు మార్చి 08:**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని సర్వాయిపాపన్న మోకు దెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ తెలిపారు. ఈ రోజు కరీంనగర్ జిల్లా జమ్మి కుంట మండలంలోని తనుగుల గ్రామంలో గౌడ గీతా కార్మికులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతు తేదీ.10-03-2024 ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటల నుండి వి కన్వెన్షన్ బొమ్మకల్ బైపాస్ రోడ్డు కరీంనగర్ లో గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో గౌడ సోదరులు పొన్నం ప్రభాకర్ గౌడ్ అభిమానులు అన్ని గౌడ సంఘాల నాయకులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయ వంతం చేయాలని వీరస్వామిగౌడ్ పిలుపు నిచ్చారు. హుస్నాబాద్ గడ్డపై మాజీ ఎం ఎల్ ఏ దేశిని చిన మల్లయ్య గౌడ్ వారసుడిగా అసెంబ్లీలో అడుగుపెట్టి బలహీన వర్గాలకు ఆదర్శంగా నిలుస్తు తెలంగాణ మంత్రిగా బాద్యలు నిర్వహిస్తున్న ప్రభాకర్ గౌడ్ గారికి గౌడ సోదరులు బీసీలు అండగా నిలబడితే మరింత ఎత్తుకు ఎదిగి సర్వాయిపాపన్న వారసుడిగా మరింత అత్యున్నత పదవులు వరిస్తాయని వీరస్వామిగౌడ్ అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సోదరులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని వీరస్వామిగౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌడ సంఘాల నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్ జక్కే రాజయ్య గౌడ్ పోశాల శ్రీనివాస్ గౌడ్ జక్కే చంద్రమొగిలి గౌడ్ జక్కే శ్రీనివాస్ గౌడ్ గీతా కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు

**10 రకాల మెడిసిన్స్... సీజ్**

**హైదరాబాద్, మార్చి 8 వెలుతురు:** తెలంగాణలో డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. సూర్యాపేట, హైదరాబాద్ జిల్లాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. సూర్యపేట జిల్లా మట్టంపల్లి గ్రామంలో న్యాదుర్గాభవని మెడికల్ షాపులో తనిఖీలు నిర్వహించారు. మెడికల్ షాప్ నిర్వాహకుడు రవీంద్ర నాయక్ ఇంట్లో 10 రకాల మెడిసిన్స్... 20వేల414 రూపాయల విలువగల 80 దగ్గు సిరప్స్, 150 నైట్రాజెపామ్ మాత్రలు సీజ్ చేశారు. అలాగే హైదరాబాద్ సికింద్రాబాద్ తార్నాకలో అనధికారిక నిల్వలు, వైద్య పరికరాలు విక్రయిస్తున్న డీలర్ ఎంఎస్ మెడికల్ సిస్టమ్స్ వద్ద తనిఖీ చేపట్టారు. ఆపరేషన్ సమయంలో ఉపయోగించే నెబ్యులైజర్లు, స్టీమ్ స్టెరిలైజర్లు సహా వైద్య పరికరాల నిల్వలను డీసీఏ స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ. 6.5 లక్షలుగా తెలుస్తోంది.



నిర్వాహకుడు గుండా మహేశ్వరమూర్తిపై అధికారులు కేసు నమోదు చేశారు.



# పరమశివుని ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్

**సిద్దిపేట రూరల్, వెలుతురు మార్చ్08:**
మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పరమశివునికి అభిషేకం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు ప్రజా ప్రభుత్వ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ప్రజలంతా సంతోషముతో ఆనందోత్సవాల మధ్య పాడి పంట పశువు దినదిన అభివృద్ధి చెందాలని ఆ పరమశివుని వేడుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 3 నెలల వ్యవధిలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రజలకు చెందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.

# కొప్పల్ దేవాలయంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు

### పైడి ఎల్లారెడ్డి సౌజన్యంతో ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎంపీ బీబీ పాటిల్

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 08 :**
మెదక్ జిల్లా :- శంకరంపేట్.. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో స్వామివారికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణల మధ్య శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఆలయ ఆవరణలో బిజెపి సీనియర్ నాయకులు పైడి ఎల్లారెడ్డి గారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత నీటి శుద్ధి వాటర్ ప్లాంట్ ను ఎంపీ బీబీ పాటిల్ ప్రారంభించారు.. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు.. అనంతరం మండల పరిధిలోని మూసాపేట



గ్రామంలో దాదాపు మూడు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న వాటర్ ప్లాంట్ కు బిజెపి సీనియర్ నాయకులు పైడి ఎల్లారెడ్డి శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.. పేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్.. నారాయణఖేడ్ పట్టణ బిజెపి అధ్యక్షులు పత్రి రామకృష్ణ.. మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ సంగమేశ్వర్ మంగళ కృష్ణ.. బుగుడాల కృష్ణ.. ఆలయ కమిటీ బాధ్యులు పద్మ బాపురాజు.. సీతారామారావు దేశ్పాండే.. గాండ్ల సంగమేశ్వర్ సతీష్ గౌడ్.. తదితరులు పాల్గొన్నారు.






# 2030 నాటికి బాల్య వివాహాలను అంతం చేయవచ్చు

### 18 సంవత్సరాల వరకు ఉచిత విద్య
### ఈ విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని రాజకీయ పార్టీలను కోరిన స్కోప్ ఎన్జీవో.

**సంగారెడ్డి జిల్లా వెలుతురు మార్చి 08:**
విద్య మరియు బాల్య వివాహాల మధ్య విలోమ సంబంధం ఉన్నందున 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్య బాల్య వివాహాలను అంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా దేశంలో జరిగే పోరాటంలో గేమ్-ఛేంజర్గా మారగల ఈ కీలక అన్వేషణ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విడుదలైన 'భారతదేశంలోని బాలికల వివాహానికి ఎలివేటింగ్ ఏజ్లో అనుబంధాలు మరియు విద్య యొక్క పాత్రను అన్వేషించడం' అనే పరిశోధనా పత్రంలో భాగం. 160 ఎన్జీవోల సంకీర్ణం అయిన మ్యారేజ్ ఫ్రీ ఇండియా ప్రచారం. భారతదేశం, బాల్య వివాహాలను అంతం చేయడానికి మరియు 2030 నాటికి ఈ నేరాన్ని అంతం చేయడానికి ఇది మంచి మార్గంలో ఉంది, ఉచిత మరియు నిర్బంధ విద్య వాస్తవంగా మారితే మరింత వేగం మరియు దిశను పొందగలదని నివేదిక కనుగొంది. (%ూణ+ం%) ఆధ్వర్యంలో రూపొందించబడిన దేశాలు 2030 నాటికి ముందస్తు, బాల్య మరియు బలవంతపు వివాహాలను తొలగించడం కూడా ప్రపంచ నిబద్ధత. బాల్య వివాహ రహిత భారత ప్రచార సంకీర్ణ భాగస్వామి స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంగారెడ్డిలో పేపర్ను విడుదల చేస్తూ, ఈ సామాజిక నేరాన్ని అంతమొందించేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పం, చర్యలు అభినందనీయమని, ఫలితాలు రావాలంటే మరింత పటిష్టమైన చర్యలు అవసరమని కోరారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ పోరాటాన్ని విస్తృతం చేసేందుకు చర్యలు తీసుకోవాలి. పేపర్లో వెల్లడైన అంతర్దృష్టుల ఆధారంగా, 18 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ ఉచితంగా మరియు నిర్బంధ విద్యను అందించాలని ఎన్జీవో నొక్కి చెప్పింది మరియు రాబోయే లోక్సభ ఎన్నికల కోసం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ ముఖ్యమైన అంశాన్ని చేర్చాలని అన్ని రాజకీయ పార్టీలను కోరింది.

మహిళా కార్యకర్తలు, గ్రామ నాయకుల నేతృత్వంలో సంగారెడ్డి జిల్లాలో 81 బాల్య వివాహాలను ఆపగలిగాం. అయితే, దేశవ్యాప్తంగా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరియు రాష్ట్రంలో వ్యతిరేకంగా 6 శాతం తక్కువగా ఉంది. మిజోరంలో అత్యధిక మహిళా అక్షరాస్యత రేటు 93 శాతం మరియు సాపేక్షంగా తక్కువ బాల్య వివాహాల ప్రాబల్యం 8 శాతం. దీనికి విరుద్ధంగా, బీహార్ వంటి రాష్ట్రాల్లో ఆడవారి అక్షరాస్యత 61 శాతం ఉండగా, బాల్య వివాహాల రేటు 41 శాతంగా ఉంది.

మధ్యప్రదేశ్లో మహిళా అక్షరాస్యత 67.5 శాతం ఉండగా, బాల్య వివాహాల రేటు 23.1 శాతం. హర్యానా, అదే సమయంలో అత్యధిక అక్షరాస్యత రేటు 73.8 శాతం ఉండగా, బాల్య వివాహాల ప్రాబల్యం 12.5 శాతం.

"అందువలన, విద్యకు ప్రాప్యతను విస్తరించడం బాలికల వివాహ వయస్సును పెంచడానికి గణనీయంగా దోహదపడుతుందని అధ్యయనాలు చూపిస్తున్నాయి, ఇది సానుకూల సామాజిక-ఆర్థిక ఫలితాలు మరియు మెరుగైన లింగ సమానత్వానికి దారి తీస్తుంది" అని పేపర్ పేర్కొంది.

ఏది ఏమైనప్పటికీ, ఈ సంఘం బలహీనంగా ఉన్న ఉదాహరణలను ఉదహరించింది, ఉదాహరణకు పశ్చిమ బెంగాల్లో అత్యధిక మహిళా అక్షరాస్యత రేటు (77%) ఉంది, అయితే ఇప్పటికీ 42 శాతం వద్ద బాల్య వివాహాల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. అదేవిధంగా, త్రిపురలో, స్త్రీలలో అక్షరాస్యత






బాల్య వివాహాలను అరికట్టేందుకు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన వైఖరిని ప్రదర్శిస్తున్నప్పటికీ, 18 ఏళ్లలోపు పిల్లలందరినీ చేర్చడానికి ఇప్పటికే ఉన్న విద్యా హక్కుకు ఈ ఒక్క సవరణ బాల్య వివాహాలను అంతం చేసే వేగాన్ని వేగవంతం చేస్తుంది. నివేదిక కోసం ప్రధాన పరిశోధకుడు పురుజిత్ ప్రహరాజ్ తెలిపారు.

బాల్య వివాహ రహిత భారతదేశం ప్రచారం దేశ వ్యాప్తంగా 160 ఎన్జీవోల సంకీర్ణం, 300 కంటే ఎక్కువ జిల్లాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి మరియు ఈ సామాజిక నేరాన్ని దేశం నుండి 2030 నాటికి అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాయి. గత ఆరు నెలల్లోనే, కౌన్సెలింగ్ ద్వారా దేశవ్యాప్తంగా 50,000 బాల్య వివాహాలు నిలిపివేయబడ్డాయి, సుమారు 10,000 బాల్య వివాహాలపై చట్టపరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి. ముఖ్యంగా, యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ బాల్య వివాహాలను పూర్తిగా నిషేధించాలని మేము ప్రభుత్వాన్ని కోరతాము" అని స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న అన్నారు.

పేపర్లో వెల్లడైన అంతర్దృష్టుల నుండి గీయబడిన స్కోప్ - ఎన్జీవో అన్ని రాజకీయ పార్టీలను రాబోయే లోక్సభ ఎన్నికల కోసం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ ముఖ్యమైన అంశాన్ని పొందుపరచాలని కోరింది. సంకీర్ణం, దాని చురుకైన జోక్యం ద్వారా, గత ఆరు నెలల్లో దేశంలో జరుగుతున్న మొత్తం బాల్య వివాహాలలో 5 శాతం అరికట్టడంలో కీలక పాత్ర పోషించింది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఉదాహరణలను ఉటంకిస్తూ స్త్రీల అక్షరాస్యత రేట్లు మరియు బాల్య వివాహాల ప్రాబల్యం మధ్య విలోమ సంబంధాన్ని పరిశోధనా పత్రం హైలైట్ చేస్తుంది. ఉదాహరణకు, కేరళలో స్త్రీల అక్షరాస్యత రేటు 96 శాతం ఎక్కువగా ఉంది, బాల్య వివాహాల ప్రాబల్యం జాతీయ సగటు 23.3 శాతానికి 82 శాతం ఉండగా, బాల్య వివాహాల ప్రాబల్యం 40 శాతంగా ఉంది. 78.2 శాతం అక్షరాస్యత ఉన్న అస్సాంలో బాల్య వివాహాల ప్రాబల్యం 31.8 శాతంగా ఉంది.

"ఈ మినహాయింపులు స్త్రీ అక్షరాస్యత రేట్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని సూచిస్తున్నాయి, ఇతర సామాజిక-ఆర్థిక అంశాలు మరియు సాంస్కృతిక పద్ధతులు కూడా ఈ ప్రాంతాలలో బాల్య వివాహాల ప్రాబల్యాన్ని ప్రభావితం చేయవచ్చు" అని పేపర్ జోడించింది.

గత జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే %ఎ (చీఖీనీ% 2019-21) ప్రకారం దేశంలో 20-24 ఏళ్ల మధ్య ఉన్న 23.3 శాతం మంది బాలికలు 18 ఏళ్లలోపు వివాహం చేసుకున్నారని వెల్లడించింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 3 మందిలో 2 మంది 15-17 సంవత్సరాల మధ్య వివాహం చేసుకున్నారు, అంటే 52 లక్షల మంది ఆడపిల్లల్లో 33 లక్షల మంది వివాహాల్లోకి నెట్టబడ్డారు.

# దేశవ్యాప్తంగా ఘనంగా మహా శివరాత్రి పర్వదిన వేడుకలు

### దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి
### తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ మార్చ్ 8 వెలుతురు:**
దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం దేశ ప్రజలు మహా వేడుకగా జరుపుకుంటున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండి పోయాయి. తెల్లవారుజాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఇవాళ ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో పూజలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మాహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. కేంద్ర మంత్రి కిషణ్ రెడ్డి ఇవాళ తెల్లవారుజామున హనుమకొండలోని వెయ్యి స్తంభాల గుడిలో పూజలు నిర్వహించారు. గ్వాలియర్లో ఉన్న అచలేశ్వర్ ఆలయంలో కూడా భక్తులు పెద్దగా ఎత్తున దర్శనాలు చేసుకున్నారు. ఏపీలోని శ్రీశైలంలో కూడా భారీగా పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు.

జారండ్లోని దేవ్ఘర్లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ



సంఖ్యలో ఆలయ దర్శనం కోసం వస్తున్నారు.

వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్రాజ్లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు.

# సోరియాసిస్ రోగికి వెస్సో ట్రస్ట్ ఆర్థిక సహాయం

**హైదరాబాద్ మార్చ్ 8 (వెలుతురు):**
హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నివాసి, తిప్పర్తి రాజేష్ చారి(40) స్వర్ణకారుడు. స్థానిక జ్యూవెలరీ షాప్ ముందు వరండా పై నగలు రిపేర్ చేస్తుంటారు. ఆయన కొంత కాలంగా సోరియాసిస్ వ్యాధితో బాధ పడుతున్నారు. ఈ మధ్య సోరియాసిస్ ఒంటి నిండా వ్యాపించడంతో స్థానికంగా ఉన్న మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉచిత వైద్యంతో కొంత స్వస్థత చేకూరినప్పటికీ, మరింత ఉపశమనం కొరకు ఖరీదైన ఇంజెక్షన్స్ తీసుకొని కొద్ది నెలల పాటు విశ్రాంతి తీసుకోవాల్సిన పరిస్థితి! మరోపక్క భార్య మరియు ఇద్దరు చిన్న పిల్లల సంక్షేమం అతని ఆరోగ్యం పై ఆధారపడి ఉన్నది. స్థానిక నాయకుల ద్వారా 'వెస్సో' గురించి తెలుసుకుని, వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం చేయమని వెస్సోని ఆశ్రయించారు. వెస్సో గౌరవ దాతల సహకారం తో రాజేష్ చారికి రూ.40,000/-అందజేసింది. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో వైద్యం కొరకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రాజేష్ చారికి సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.





# శివ్వయ్య ఆశీస్సులతో పాడి పంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి




### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

### ఆ పరమ శివుని అనుగ్రహంతో సుభిక్షంగా ఉండాలి

### శివుని దీవెన లతో ఈ ప్రాంత ప్రాజెక్టుల్లో సమృద్ధి గా నీళ్లు ఉండాలి రైతుల్లో ఆనందం తేవాలి

**సిద్దిపేట రూరల్, వెలుతురు మార్చ్08:**
మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గం సిద్దిపేట కోటిలంగాల ఆలయం నంగునూర్ మండలం ఖాతా గ్రామంలోని సుప్రసిద్ధ మహిమన్విత పుణ్య క్షేత్రం శ్రీ మహాదేవుని స్వామి వారిని దర్శించుకున్న శివునికి అభిషేకం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ పాడి పంటలతో ప్రజలంత సుఖసంతోషాలతో వర్ధిల్లాలి కెసిఆర్ భగీరథ ప్రయత్నం తో ప్రాజెక్టు లతో నిర్మించుకున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు సిద్దిపేట కోటిలింగాల ఆలయం లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివునికి అభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆ పరమ శివుని దయతో కాళేశ్వరం నీళ్లతో ఈ ప్రాంతం పాడి పంటలతో వర్ధిల్లాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాన నన్నారు ఈ పర్వదినం రాష్ట్ర ప్రజలందరూ ఏంతో భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారని అందరికి శుభం జర గాలని ఆశివుణ్ణి వేడుకున్నారు.



# ఆసుపత్రికి వచ్చిన పేషంట్లకు అంకిత భావంతో సేవలు అందించాలి

### ఎంజీఎం ఆస్పత్రిలో పర్యటించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్, మార్చి 8 (వెలుతురు):**
వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం పర్యటించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎంజీఎం ఆసుపత్రిలో నూతనంగా ఉద్యోగంలో చేరిన స్టాఫ్ నర్స్‌లకు మంత్రి టోపీలు ధరింపజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. నర్సింగ్ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల ఆసుపత్రికి వచ్చిన పేషంట్లకు అంకిత భావంతో సేవలు అందించాలని అన్నారు. కొంతమందికి వేతనాలు అందక ఇబ్బందులకు గురయ్యారని.. 10 సంవత్సరాల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఉద్యోగులను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళిక లేకుండా వరంగల్ జైలును కూలగొట్టిందన్నారు. ఆస్పత్రి పేరుతో భవనాలు నిర్మించి.. ఎంజీఎంకు తీరని అన్యాయం





చేశారని మండిపడ్డారు. అప్పు తెచ్చి డబ్బు వృధా చేశారని విమర్శించారు. ఎవరైన ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు త్వరలోనే బయటకు తీస్తామన్నారు. ఎంజీఎం ఆసుపత్రి ని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# నాగ్‌పూర్‌లో బర్డ్ ఫ్లూ బీభత్సం..

### చనిపోతున్న వేలాది కోళ్లు

**నాగ్‌పూర్,మార్చి8(వెలుతురు):**
మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో గత కొన్ని రోజులుగా కోళ్లు నిరంతరం చనిపోతున్నాయి. ప్రభుత్వ హేచరీ కేంద్రమే ఈ సమస్యతో సతమతమవుతోంది. ఇప్పటి వరకు పౌల్ట్రీ ఫామ్‌లో 2650కి పైగా కోళ్లు చనిపోయాయి. ఈ సమాచారంతో అధికారుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇది కొత్త సంక్షోభానికి నాందిగా జంతు సంరక్షణ శాఖ భావిస్తోంది. చికెన్ శాంపిల్స్ పరీక్షల రిపోర్టులో ఈ విషయాన్ని చాలా వరకు నిర్ధారించారు. నాగ్‌పూర్‌లోని రాష్ట్ర ప్రభుత్వ హేచరీ సెంటర్‌లోని పౌల్ట్రీ ఫామ్‌లో కోళ్లు చనిపోవడానికి బర్డ్ ఫ్లూ కారణమని నివేదిక వెల్లడించింది. రిపోర్టు వచ్చిన తర్వాత పౌల్ట్రీ ఫామ్‌లోని కోళ్లతోపాటు కోళ్లను ధ్వంసం చేశారు. దీంతో పాటు సమీపంలోని పౌల్ట్రీ ఫామ్‌ల నుంచి కూడా శాంపిల్స్‌ను పరీక్షల నిమిత్తం తీసుకుంటున్నారు. వీటన్నింటినీ పూణే, భోపాల్‌లోని లేబొరేటరీలకు పరీక్షల నిమిత్తం పంపారు. సంబంధిత పౌల్ట్రీ ఫామ్‌లోని ఒక కి.మీ ప్రాంతం ప్రభావితమైనట్లు.. పది కి.మీ ప్రాంతాన్ని పర్యవేక్షణ ప్రాంతంగా ప్రకటించారు. పూణే, భోపాల్‌లోని ల్యాబ్‌ల నుండి అందిన సమాచారం బర్డ్ ఫ్లూ అంటే ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా కారణంగా కోళ్లు చనిపోయాయని చెప్పారు. నివేదిక వచ్చిన తర్వాత, పౌల్ట్రీ ఫామ్‌లోని ఇతర 8501 కోళ్లు కూడా చంపబడ్డాయి. దీంతోపాటు హేచరీ కేంద్రంలోని 16 వేలకు పైగా గుడ్లు ధ్వంసమయ్యాయి. నాగ్‌పూర్ జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ కమిషనర్ మంజుషా పుండ్‌కిల్ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.బర్డ్ ఫ్లూ అంటే ఏవియన్ ఇన్ఫ్లుఎంజా అనేది ఒక అంటు వ్యాధి. ఇది పక్షుల నుండి పక్షులకు వ్యాపిస్తుంది. US సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం.. బర్డ్ ఫ్లూ అడవి పక్షుల నుండి పెంపుడు పక్షులకు వ్యాపిస్తుంది. ఇది నేరుగా శ్వాసకోశ వ్యవస్థపై దాడి చేస్తుంది. ఇది



పక్షుల మరణానికి కూడా కారణమవుతుంది. ఇది ఇతర సాధారణ వైరస్ లాగా మానవులలో వ్యాపిస్తుంది. WHO ప్రకారం, ఒక వ్యక్తి సోకిన పక్షితో ప్రత్యక్ష సంబంధంలో ఉన్నప్పుడు, బర్డ్ ఫ్లూ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. దీని అత్యంత ప్రమాదకరమైన వేరియంట్ H5N1. వ్యాధి సోకితే మనుషులు కూడా చనిపో వచ్చు. కోళ్ల నమూనా నివేదిక తర్వాత నాగ్‌పూర్ జిల్లా యంత్రాంగం జిల్లా మొత్తాన్ని అప్రమత్తం చేసింది. బర్డ్ ఫ్లూ వ్యాపించిన ప్రభుత్వ పౌల్ట్రీ ఫారమ్‌కు 1 కి.మీ పరిధిలో వెటర్నరీ యూనివర్సిటీ కూడా పౌల్ట్రీని కలిగి ఉంది. అక్కడి నుంచి 260 కోళ్లు మృతి చెందినట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో పశుసంవర్ధక శాఖ కోళ్ల కొనుగోలు, రవాణాపై నిషేధం విధించింది. జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు.

# ఎన్నికలు తరుముకొస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ

### పార్టీ అకౌంట్లపై పిటిషన్‌ను తోసిపుచ్చిన ఐటీ అప్పిలేట్ ట్రిబ్యునల్

**న్యూఢిల్లీ మార్చ్ 8(వెలుతురు):**



లోక్‌సభ ఎన్నికలు తరుముకొస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ అకౌంట్లపై ఆదాయం పన్ను శాఖ చర్యను నిలివేయాలని కోరుతూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఐటీ అప్పిలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. అలాంటి ఉత్తర్వులు జారీ చేసే అధికారం తమకు లేదని స్పష్టం చేసింది.కాంగ్రెస్ పార్టీ అకౌంట్లను స్తంభింప చేసి, బకాయిలు వసూలుకు ఐటీ శాఖ చర్యలు తీసుకోవడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. ఐటీ శాఖ చర్యను పది రోజుల పాటు సస్పెండ్ చేయాలని, ఈలోపు తాము హైకోర్టుకు వెళ్తామని ఐటీఏటీ కాంగ్రెస్ తరపు న్యాయవాది వివేక్ తనా? అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను కోరారు. ఫిబ్రవరి 22న విచారణ సందర్భంగా ఆయన తన వాదనను కోర్టు ముందుంచుతూ, పార్టీ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని, ముఖ్యంగా ఎన్నికల ప్రచారానికి నిధులు అవసరమని తెలిపారు. అయితే ఈ వాదనను ఐడీ శాఖ తోసిపుచ్చింది. బకాయిల వసూలుకు తమ చర్య అవరోధం కాదని, ఆ పార్టీకి తగినన్ని నిధులున్నాయని చెబుతోంది.

### కాంగ్రెస్ ఆరోపణ..ఐటీ శాఖ వివరణ

కాంగ్రెస్ పార్టీ బ్యాంకు అకౌంట్లను ఐటీ శాఖ స్తంభింపచేసినట్టు కాంగ్రెస్ కోశాధికారి అజయ్ మాకెన్ ఇటీవల ఆరోపించారు. రూ.210 కోట్ల బకాయిల పేరుతో తమ అకౌంట్లను స్తంభింపజేసినట్టు చెప్పారు. అయితే, బ్యాంకు అకౌంట్లను ఆపరేట్ చేసుకునేందుకు ఐటీఏటీ కాంగ్రెస్‌కు అనుమతి ఇచ్చినట్టు తనా? ఆ తరువాత వివరణ ఇచ్చారు. ఐటీ శాఖ శాతం కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్ల లావాదేవీలను స్తంభింపజేయాలని తాము ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేసింది.

# మహిళలు విద్య,ఉద్యోగ సామాజిక సేవా రంగాల్లో ముందుకు రావాలి

### హాయ్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ కాకుమాను జ్యోతి

**రంగా రెడ్డి మార్చ్ 8 (వెలుతురు):** హాయ్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్, మరియు హెూలీ ప్రిన్స్, మాతృ దేవో భవ ఛారిటబుల్ ట్రస్ట్, హెూలీ ప్రిన్స్ సభ్యులు సంయుక్తంగా చందా నగర్ లింగంపల్లి హైదరాబాద్ లో జాతీయ మహిళా వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ




సందర్భంగా హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్‌పర్సన్ జ్యోతి కాకుమాను మాట్లాడుతూ మహిళలు విద్య,ఉద్యోగ సామాజిక సేవా రంగాల్లో ముందుకు వచ్చినపుడే మహిళా సాదికరికత సాదించిన అవుతారని అన్నారు.

అలాంటప్పుడే మహిళా దినోత్సవానికి సార్ధకత చేకురగాలదన్నారు.అనంతరం పలువురు మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెూలీ ప్రిన్స్, కొమ్ము ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పురస్కార అవార్డు గ్రహీత ఈగ విజయ లక్ష్మికి ఘన సన్మానం

**హైదరాబాద్ మార్చ్ 8 (వెలుతురు):**
మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ పురస్కార అవార్డు గ్రహీత ఈగ విజయ లక్ష్మిని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ ఘనంగా సన్మానించారు. చిక్కడపల్లి లో విజయ హెల్తీ ఫుడ్స్ ద్వారా విజయ లక్ష్మి అంచలంచలుగా ఎదుగుతూ



పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ పట్టుదల స్వయంకృషి తో పదిమందికి ఉపాధి కల్పిస్తూ జాతీయ స్థాయి అవార్డు కు అర్హత సాధించింది. మహిళా దినోత్సవం సందర్భంగా విజయ లక్ష్మి ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఢిల్లీ గుర్గావ్‌లో తెలంగాణ నుంచి విజయలక్ష్మి ఎంపికయ్యారు,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నర్సింగ్ గౌడ్ తెలంగాణ అధికార ప్రతినిధి గౌట్ గణేష్ మరియు ఈగ శ్రీనివాస్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు

# ఫిలిప్పీన్స్, అండమాన్ సముద్రంలో భూకంపం

### రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రత నమోదు

**ఫిలిప్పీన్స్,మార్చి8(వెలుతురు):**
ఫిలిప్పీన్స్‌లోని మిండానావో, అండమాన్ సముద్రం లో భారీ భూకంపం సంభవించినట్లు తెలుస్తోంది. ఫిలిప్పీన్స్‌లోని మిండానావోలో శుక్రవారం రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. 140 కి.మీ దూరంలో ఈ భూకంపం సంభవించినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇక అండమాన్ సముద్రంలో కూడా 4.3 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. ఈ భూకంప సంఘటన మార్చి 8, 2024న 13:07:41 దగ్గర సంభవించినట్లుగా పేర్కొంది. 140 కి.మీ దిగువన ఈ భూకంపం సంభవించినట్లుగా తెలిపింది. హిందూ మహాసముద్రం యొక్క ఈశాన్య భాగంలో ఉన్న అండమాన్ సముద్రం.. టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులకు సమీపంలో ఉండటం వల్ల తరచుగా ఈ భూప్రకంపనలకు లోనవుతోంది. ఇదిలా ఉంటే భూకంపం తర్వాత సముద్రపు అలలు తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున అండమాన్ సముద్ర ప్రాంతంలోని నివాసితులు అప్రమత్తంగా ఉండాలని.. అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఇక ఫిలిప్పీన్స్‌లోని మిండానావోలో 08-03-2024న 14:41:47 నిమిషాలకు భూకంపం సంభవించింది. ప్రస్తుతం దీని తీవ్రత 6.0గా నమోదైంది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# వయస్సు దాచేసే ఆహారాలివే! చర్మాన్ని బిగుతుగా చేసి నవయవ్వనంగా మార్చుతాయ్..



వయసు పైబడుతున్న కొద్దీ శరీరంలో పలు మార్పులు చోటు చేసుకుంటూ ఉంటాయి. ఈ క్రమంలో ముఖంపై ముడతలు ఏర్పడటం సహజం. దీనిని నివారించడానికి చాలామంది తరచూ బ్యూటీపార్లర్‌కి వేల కొద్దీ డబ్బు వృధా చేసుకుంటూ ఉంటారు. యాంటీ ఏజింగ్ క్రీములు రాయడం, ట్రీట్‌మెంట్ తీసుకోవడం వంటి ఎన్నో ప్రయత్నిస్తుంటారు. కానీ కాలం గడిచే కొద్దీ వయసు పెరుగడం ఎంత సహజమో.. ఏదో ఒకరోజు ముసలివారైపోతామనేది కూడా అంతే సహజం. వయసు ఒక్కసారి పెరిగితే చిన్నదయ్యే అవకాశం ఉండదు. వయసు పెరిగే కొద్దీ అనేక సమస్యలు కూడా పెరుగుతాయి. జీవితం చాలా క్లిష్టంగా మారుతుంది. వివిధ సమస్యలు శరీరంలో తిష్టవేస్తాయి. చర్మం పొడిగా మారి, ముడుతలు పడటం ప్రారంభమవుతుంది. ఇలాంటి సమయంలో మీరు చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోకపోతే, చర్మం సహజ గ్లో కాపాడుకోవడం మునుముందు సాధ్యం కాదు. అందుకు షాపుల్లో ఖరీదైన యాంటీ ఏజింగ్ క్రీమ్‌లను కొనాల్సిన అవసరం లేదు.. ఫేషియల్ కోసం పార్లర్‌కి వెళ్లాల్సిన అవసరం కూడా లేదు. సింపుల్‌గా రోజువారీ ఆహారంలో ఈ కింది 4 ఆహారాలను తీసుకుంటే సరిపోతుంది. వీటితో శరీరం ఆరోగ్యంగా ఉండటంతోపాటు ఎలాంటి చర్మ సమస్యలు తలెత్తవు. చర్మం కాంతివంతంగా ఉంటుంది. అవేంటో తెలుసుకుందాం..



రెగ్యులర్ గా ఎలాంటి ఆహారాలు తినాలంటే..

గుడ్లు : గుడ్లు ప్రోటీన్ పవర్‌హౌస్‌గా పిలుస్తారు. రోజువారీ ఆహారంలో ఒక గుడ్డు తప్పనిసరిగా తీసుకోవాలి. వృద్ధాప్యాన్ని నివారించడానికి, కండరాల బలాన్ని పెంచడానికి, జుట్టు, చర్మ సంరక్షణకు గుడ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అన్ని వయసుల వారు గుడ్లు తినాలి.

తాజా కూరగాయలు

ప్రతిరోజూ ఏవైనా కూరగాయలు తప్పక తినాలి. పాలకూర, ఆవాలు, ఎర్రటి ఆకుకూరలు, కొల్మీ ఆకుకూరలు, కోస్లా ఆకుకూరలు, తాజా కూరగాయలు.. వీలైతే వీటిని పచ్చిగా తినడం మంచిది. మార్కెట్‌లో చాలా రకాల కూరగాయలు దొరుకుతాయి. పొట్లకాయలో చర్మానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, పాలీఫెనాల్స్, క్లోరోఫిల్ ఉంటాయి. ఇవి చర్మానికి మేలు చేస్తాయి.

విటమిన్ సి ఆహారాలు

లైకోపీన్, పొటాషియం సమృద్ధిగా ఉన్న ఏదైనా పండ్లను మీ ఆహారంలో తప్పక చేర్చుకోవాలి. రోజూ పుచ్చకాయ తింటే చాలా మంచిది. ఇప్పుడు పుచ్చకాయలు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటున్నాయి. పుచ్చకాయలో యాంటీ ఏజింగ్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. రోజూ పుచ్చకాయ తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

పెరుగు: మీ చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పెరుగు తినాలి. పెరుగులో చాలా ప్రోటీన్లు ఉంటాయి. పెరుగులో కాల్షియం, ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ ఎక్స్‌ఫోలియేషన్‌లో సహాయపడుతుంది. కాబట్టి రోజువారీ ఆహారంలో పెరుగు కూడా చేర్చుకోండి.

# బిర్యానీ ఆకును ఇంట్లో కాల్చి చూడండి..

## జరిగే అద్భుతాలను నమ్మలేరు..! నిజమండోయ్..



**మన చుట్టూ ఉన్న ప్రకృతిలో వేలాది మొక్కలు ఉన్నాయి. ఇవి వివిధ ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. కొన్ని రకాల మొక్కలను ఔషధ మొక్కలుగా సాంప్రదాయ వైద్యంతో పాటు ఇంగ్లీష్ మందుల తయారీలోనూ ఉపయోగిస్తారు.**

ఆరోగ్యానికి ఉపయోగపడే లెక్కలేనన్ని లక్షణాలతో నిండిన అటువంటి అద్భుతమైన మొక్క బిర్యానీ ఆకు.. ఈ ఆకులు ఆహారం రుచిని పెంచడమే కాకుండా పోషకాలను కూడా పెంచుతాయి. బిర్యానీ ఆకులో ఎన్నో ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఈ విషయం తెలియక చాలా మంది ఇది ఒక మసాలా అకుగానే భావిస్తారు. అయితే ఈ ఆకులో ఉన్న ప్రయోజనాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు. బిర్యానీ ఆకులతో చేసిన టీ తాగడం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని అనేక పరిశోధనలు చెప్పగా, దీన్ని తినడమే కాకుండా ఇంటిలోపల కాల్చడం, వాసన పీల్చడం వల్ల కూడా అనేక వ్యాధులు నయమవుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

బిర్యానీ ఆకు ప్రయోజనాలు ఏమిటంటే ఇందులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. అందుకే దీనిని శతాబ్దాలుగా ప్రకృతి వైద్యంలో ఉపయోగిస్తున్నారు. సతత హరిత పొద అయిన లారెల్ మొక్క నుండి బిర్యానీ ఆకులు వస్తాయి. ఈ మూలిక ఆకులు నూనె, ఔషధాల తయారీకి కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ప్రకారం, బిర్యానీ ఆకులు వేడిని కలిగిస్తాయి. అందువల్ల కఫ, వాత దోషాలను తొలగిస్తుంది. అంతేకాదు..బిర్యానీ ఆకును కాల్చి ఆ వాసన పీల్చటం వల్ల మనస్సు ప్రశాంతత కలుగుతుంది. ఈ ఆకును బిర్యానీలో ఉపయోగించటం వలన బిర్యానీకి ఒక రకమైన రుచి, వాసన వస్తాయి.

రెండు లేదా మూడు బిర్యానీ ఆకులను తీసుకుని ఒక గదిలో కాల్చటం వల్ల వాటి నుంచి పొగ వ్యాపిస్తుంది. ఈ సమయంలో ఆ గది తలుపులు మూసివేయాలి. ఆ విధంగా ఒక 10 నిమిషాల పాటు తలుపులను మూసి ఉంచాలి. దాంతో ఆ పొగ గదిలో అంతటా బాగా వ్యాపిస్తుంది. ఆ తర్వాత గదిలో మంచి వాసన వస్తుంది. ఆ వాసనను పీల్చుకుంటే కూడా మంచిది. ఇలా చేస్తే మనస్సు ప్రశాంతంగా మారుతుంది. ఒత్తిడి, ఆందోళన అంతా మటుమాయం అవుతుంది. అంతేకాదు, మీ రూమ్ అంతా సువాసనా భరితంగా ఉంటుంది. దోమలు ఉంటే కూడా పారిపోతాయి.

అంతేకాదు.. బిర్యానీ ఆకులతో నిద్రలేమి సమస్య కూడా పరిష్కారం అవుతుంది. బిర్యానీ ఆకులు మీ శరీరానికి విశ్రాంతిని అందించడంలో సహాయపడతాయి. ఇవి మీ మెదడు పనితీరును శాంతపరచడం వల్ల నిద్రలేమిని దూరం చేస్తుంది. నిద్రపోయే ముందు మీ గదిలో నాలుగు బిర్యానీ ఆకులను కాల్చి వాసన పీల్చినా, లేదంటే, ఒక చెంబు నీళ్లల్లో రెండు మూడు బిర్యానీ ఆకులు వేసి మరిగించి ఆ నీటిని తాగినా కూడా మంచి నిద్రకు దారితీస్తుంది.

# రోజూ రెండు ఖర్జూరాలు తినండి చాలు.. మార్పు అస్సలు ఊహించరు

**ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతలా మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రతీరోజూ ఖర్జూరాను ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు చెబుంటారు. క్రమంతప్పకుండా ప్రతీరోజూ రెండు ఖర్జురాలు తీసుకుంటే ఎన్నో లాభాలు ఉంటాయని చెబుతున్నారు. ఖర్జూరాలోని సెలీనియం, మాంగనీస్, మెగ్నీషియం, కాపర్ వంటి పోషకాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. క్రమంతప్పకుండా రోజూ రెండు ఖర్జూరాలు తీసుకుంటే ఎలాంటి లాభాలు జరుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం..**

ఉదయం లేవగానే ఖర్జూరాలను తీసుకుంటే ఎప్పుడూ ఫిట్‌గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. క్యాన్సర్ దరిచేరకుండా చేస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యానికి కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీని వాడకం వల్ల మలబద్ధకం, జీవక్రియ వంటి సమస్యలు దరిచేరవని సూచిస్తున్నారు.

ఇక యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఐరన్, ఫోలేట్, ప్రొటీన్, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ బి6 వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది అనేక వ్యాధులను నయం చేస్తుంది. ఖర్జూరాల్లో ఫ్రక్టోజ్ పుష్కలంగా లభిస్తుంది. అయితే ఖాళీ కడుపుతో ఖర్జూరాన్ని తీసుకుంటే, కడుపు నొప్పి సమస్య వెంటాడుతుందని చెబుతున్నారు. ఖర్జూరం కడుపు నిండా తినడం కూడా మంచిది కాదు. ఎందుకంటే భోజనం చేసిన తర్వాత కూడా కడుపు నిండుగా ఉంటుంది. ఖర్జూరంలో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది.

ఉదయం అల్పాహారం తర్వాత ఖర్జూరను తీసుకుంటే ఇన్‌స్టాంట్ శక్తి లభిస్తుంది.

ఖర్జూరాన్ని ఉదయం పూట తినడం వల్ల శరీరంలోని కొన్ని భాగాలు శుభ్రపడతాయి. గుండె, కాలేయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఖర్జూరంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ ముఖ కాంతిని పెంచడంతో పాటు జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. నోట్: పైన తెలిపిన విషయాలు కేవలం ప్రాథమిక సమాచారం మేరకు మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించి వైద్యుల సూచనలు పాటించడమే ఉత్తమం.



# బంగారం ధర ఆల్‌టైమ్‌హైకు చేరనుందా..?



బంగారం ధరలు సమీప భవిష్యత్తులో మరింత పెరగనుందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే దీని ధర రికార్డు స్థాయిల్లోకి చేరుకుంటుంది. ఈ ఏడాది ఆల్‌టైమ్‌హైకి చేరనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంవత్సరంలోనే 10 గ్రాములు రూ.72వేలు పలుకుందని అంచనాలు వస్తున్నాయి. దేశీయ, విదేశీ స్టాక్‌మార్కెట్లు, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆయా దేశాల సెంట్రల్ బ్యాంకుల విధానాలు, యూఎస్ డాలర్ ఇండెక్స్, బాండ్ ఈల్డ్స్‌తోపాటు భారత్‌సహా పలు ప్రధాన దేశాల్లో ఎన్నికలు బంగారం ధరలపై ప్రభావం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. శుక్రవారం నమోదైన వివరాల ప్రకారం దేశంలో పలు నగరాల్లో బంగారం ధరల్ని పరిశీలిస్తే ఈ కింది విధంగా ఉన్నాయి.

హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,250 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,730గా ఉంది.

విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,250 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,730గా ఉంది.

వైజాగ్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,250 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,730గా ఉంది.

బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,250 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,730గా ఉంది.

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.61,050 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.66,600గా ఉంది

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,400 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,880గా ఉంది.

ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.60,250 ఉండగా 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.65,730గా ఉంది.

# స్టాక్ మార్కెట్‌లకు సెలవు..

## ఈ నెలలో మరో రెండు హాలీడేలు!

**మార్చ్ 8న, అంటే శుక్రవారం.. బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో ట్రేడింగ్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. 2024 స్టాక్ మార్కెట్ సెలవుల జాబితా ప్రకారం.. నేడు స్టాక్ మార్కెట్‌లకు సెలవు. దేశం మొత్తం మహాశివరాత్రి పండుగను జరుపుకుంటున్న నేపథ్యంలో బీఎస్ఈ, ఎన్ఎస్ఈలు.. 2024 మార్చ్ 8న మూతపడి ఉంటాయి. నేడు స్టాక్ మార్కెట్‌లకు సెలవు కారణంగా.. ఉదయం సెషన్లలో కమోడిటీ మార్కెట్ మూతపడి ఉంటుంది. కానీ సాయంత్రం సెషన్‌లో.. అంటే సాయంత్రం 5:00 గంటలకు ట్రేడింగ్ కార్యకలాపాలను తిరిగి ప్రారంభమవుతాయి. అదే సమయంలో.. ఈక్విటీ సెగ్మెంట్, ఈక్విటీ డెరివేటివ్ సెగ్మెంట్, ఎస్ఎల్ సెగ్మెంట్లలో శుక్రవారం ఎలాంటి కార్యకలాపాలు ఉండవు. శు క్రవారం.. భారత స్టాక్ మార్కెట్?లలో కరెన్సీ డెరివేటివ్స్ సెగ్మెంట్ల ట్రేడింగ్ కూడా నిలిచిపోనుంది. పైన చెప్పినట్లుగా, కమోడిటీ మార్కెట్ సాయంత్రం 5:00 గంటల నుంచి రాత్రి 11:55 గంటల వరకు తెరిచి ఉంటుంది.**




ఇక మూడు రోజుల లాంగ్ వీకెండ్ సెలవుల అనంతరం.. దేశీయ స్టాక్‌మార్కెట్‌లు సోమవారం తిరిగిన ఓపెన్ అవుతాయి.

**స్టాక్ మార్కెట్ సెలవుల జాబితా..**

2024 మార్చ్‌లో వచ్చే మూడు స్టాక్ మార్కెట్ సెలవుల్లో.. మహాశివరాత్రి ఒకటి. మహాశివరాత్రి తరువాత, 2024లో స్టాక్ మార్కెట్ సెలవుల పూర్తి జాబితా ప్రకారం.. హెూలీ, గుడ్ ఫ్రైడే కోసం వరుసగా మార్చ్ 25, 2024- మార్చి 29, 2024 న భారతీయ స్టాక్ మార్కెట్?లు మూతపడి ఉంటాయి. కాబట్టి, మహాశివరాత్రి 2024 తరువాత, తదుపరి స్టాక్ మార్కెట్ సెలవు హెూలీ పండుగ కోసం 2024 మార్చి 25న వస్తుంది.

2024లో మొదటి స్టాక్ మార్కెట్ సెలవు.. రిపబ్లిక్ డే (జనవరి 26). 2024 ఫిబ్రవరిలో అసలు హాలిడేనే లేదు. అయితే, 2024 జనవరిలో రెండు స్టాక్ మార్కెట్ సెలవులు ఉన్నాయి. అయోధ్య రామ మందిరంలో 'ప్రాణ ప్రతిష్ఠ' నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి 22న ప్రభుత్వ సెలవును ప్రకటించింది. భారత స్టాక్ మార్కెట్ 2024 జనవరి 20న పనిచేశాయి. ప్రత్యేక లైవ్ ట్రేడింగ్ సెషన్‌ని వాయిదా వేయడం ద్వారా బీఎస్ఈ, ఎన్ఎస్ఈ 2024 జనవరి 20 న పూర్తి ట్రేడింగ్ సెషన్?ని నిర్వహించాయి. ఆ తర్వాత 2024 మార్చి 2న స్పెషల్ లైవ్ ట్రేడింగ్ సెషన్ జరిగింది.

మార్చ్ 2024 తర్వాత 2024 ఏప్రిల్‌లో రెండు స్టాక్ మార్కెట్ సెలవులు నెల 11, 17 తేదీల్లో వస్తాయి. అవి ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్ ఈద్), శ్రీరామనవమి.

**గురువారం ట్రేడింగ్? సెషన్‌లో..**

ఇక గురువారం ట్రేడింగ్ సెషన్‌లో దేశీయ స్టాక్? మార్కెట్‌లు స్వల్పంగా లాభపడ్డాయి. బీఎస్?ఈ సెన్సెక్స్ 33 పాయింట్ల లాభంతో 74,119 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ.. 20 పాయింట్లు పెరిగి 22,494 వద్ద స్థిరపడింది. గురువారం ట్రేడింగ్ సెషన్‌లో ఎఫ్ఐఐలు రూ.7,304.11 కోట్లు విలువ చేసే షేర్లను కొన్నారు. అదే సమయంలో డీఐఐలు రూ. 2601.81 కోట్లు విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు.

# నగరం శిఖలో డబుల్ డెక్కర్ కారిడార్

- జంట నగరాలు సహా అయిదు జిల్లాల ప్రజలకు ప్రయోజనం
- ఎన్‌హెచ్-44పై రూ.1,580 కోట్ల వ్యయంతో 5.320 కిలోమీటర్ల మేర నిర్మాణం
- నేడు పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మలి దశలో దానిపై మెట్రో మార్గం నిర్మాణం

**హైదరాబాద్, (వెలుతురు):**

జంట నగరాలతో పాటు ఉత్తర తెలంగాణలోని అయిదు జిల్లాల ప్రజలు, వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. జాతీయ రహదారి (ఎన్‌హెచ్)-44పై దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న వాహనదారుల కష్టాలకు చరమగీతం పాడేందుకు రూ.1,580 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 5.320 కిలోమీటర్ల మేర కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండ్లకోయ జంక్షన్ సమీపంలో శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పై తర్వాత మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ రకంగా నగరంలో తొలి డబుల్ డెక్కర్ కారిడార్‌కు నేడు నాంది ప్రస్థానం ప్రారంభం కానుంది.

హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి, నిర్మల్-ఆదిలాబాద్ మీదుగా సాగే ఎన్‌హెచ్-44పైన జంట నగరాల్లో విపరీతమైన వాహన రద్దీతో నగర ప్రజలు, ప్రయాణికులు నిత్యం పలు అవస్థలు పడుతు న్నారు. ఈ మార్గంలో సికింద్రాబాద్‌లో రహదారి విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్‌కు కంటోన్మెంట్ ప్రాంతంలోని నిబంధనలు ఆటంకంగా మారాయి. సమస్య పరిష్కారానికి గత పాలకులు చిత్తశుద్ధి చూపకపోగా, వ్యక్తిగత అహం, రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా భావించడంతో రక్షణ శాఖ నుంచి అనుమతులు సాధించలేకపోయారు.

2019లో మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి ఆ మరుక్షణం నుంచే ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. సికింద్రాబాద్ ప్రాంతంలో రహదారుల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అను మతులు మంజూరు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో రక్షణ శాఖ స్టాండింగ్ సభ్యునిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆ కమిటీ సమావేశాల్లోనూ కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విషయంలో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై చర్చను కొనసాగించే వారు.

ఇటీవల శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించ డంతో ఈ అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది జనవరి అయిదో తేదీన స్వయంగా కలిసి రాజధాని నగరంలో కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విస్తరణ రక్షణ శాఖ భూములు తమకు అప్పగించాలని, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అంగీకరిస్తూ మార్చి ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది. వెంటనే రంగంలోకి దిగిన రాష్ట్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.



**ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ఇలా....**

ఎన్‌హెచ్-44పై సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫాం రోడ్డు వద్ద ముగుస్తుంది. ఈ మొత్తం కారిడార్ పొడవు 5.320 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ కారిడార్ 4.650 కిలోమీటర్లు ఉంటుంది. అండర్ గ్రౌండ్ టన్నెల్ 0.600 కి.మీ ఉంటుంది. మొత్తం 131 పియర్స్ (స్తంభాలు) ఉంటాయి. మొత్తం ఆరు వరుసల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు.

ఎలివేటెడ్ కారిడార్‌పైకి రాకపోకలు సాగించేందుకు వీలుగా బోయినపల్లి జంక్షన్ సమీపంలో ఇరువైపులా (0.248 కి.మీ. వద్ద), (0.475 కిలోమీటర్ వద్ద) రెండు చోట్ల ర్యాంపులు నిర్మిస్తారు... ఇది పూర్తయిన తర్వాత ఈ ఎలివేటెడ్ కారిడార్‌పై మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణం మరింత క్షేమంగా, వేగంగా, సుఖవంతంగా సాగనుంది.

**ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ప్రయోజనాలు...**

ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న ప్రాంతంలో ప్యారడైజ్ జంక్షన్ వద్ద రోజుకు సగటున 1,57,105 వాహనాలు (ప్యాసిం జర్ కార్ యూనిట్ ఫర్ డే -పీసీయూ) పయనిస్తుంటే, ఓఆర్ ఆర్ జంక్షన్ సమీపంలో 72,687 వాహనాలు పయనిస్తున్నాయి. ఇరుకైన రహదారి కావడం, ఇంత పెద్ద మొత్తంలో వాహన రాకపోకలతో నిత్యం వాహనదారులు, ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు.

తరచూ రహదారి ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పో తున్నారు. క్షతగాత్రులవుతున్నారు. అత్యవసర సమయాల్లో గమ్యాన్ని చేరుకోలేక ప్రయాణికులు తీవ్ర ఒత్తిడి, అసహనా నికి గురవుతున్నారు. వాహన రద్దీతో గంటలకొద్ది ట్రాఫిక్ నిలిచి పోతుండడంతో ఇంధనాన్ని భారీగా వ్యయం అవుతోంది.

ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సమయం కలిసిరావడంతో పాటు ఇంధనంపై అయ్యే వ్యయం తగ్గుతుంది. ప్రమాదాల సంఖ్య తగ్గిపోనుంది.

**ముఖ్యాంశాలు....**

మొత్తం కారిడార్ పొడవు: 5.320 కి.మీ.
ఎలివేటెడ్ కారిడార్ పొడవు: 4.650 కి.మీ.
అండర్‌గ్రౌండ్ టన్నెల్: 0.600 కి.మీ.
పియర్స్: 131
అవసరమైన భూమి: 73.16 ఎకరాలు
రక్షణ శాఖ భూమి: 55.85 ఎకరాలు
ప్రైవేట్ ల్యాండ్: 8.41 ఎకరాలు
అండర్‌గ్రౌండ్ టన్నెల్‌కు: 8.90 ఎకరాలు
ప్రాజెక్టు వ్యయం: రూ.1,580 కోట్లు

**ప్రాజెక్టుతో ప్రయోజనాలు:**

జాతీయ రహదారి-44లో సికింద్రాబాద్‌తో పాటు ఆదిలాబాద్ వైపు జిల్లాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి
ఆదిలాబాద్ వైపు మెరుగైన ప్రయాణ సదుపాయం
ఇంధనం మిగులుతో వాహనదారులకు తగ్గనున్న వ్యయం
నగరం నుంచి ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా ఓఆర్ ఆర్ వరకు చేరుకునే అవకాశం
మేడ్చల్-మల్కాజిగిరి-మెదక్-కామారెడ్డి-నిజామాబాద్-నిర్మల్-ఆదిలాబాద్‌కు ప్రయాణికుల, సరకు రవాణా చేరవేత వేగంగా సాగుతుంది.

## ఓటుకు నోటు కేసు మీద ఉన్న శ్రద్ధ

# ఆడపిల్లల ఉద్యోగాల కేసుపై ఏదీ?

- మహిళల రిజర్వేషన్లను హరించే జీవో 3ను తక్షణమే రద్దు చేయాలి
- GO3 పై త్వరలో గవర్నర్ ను కలుస్తాం - GO 3తో మహిళలకు తీరని నష్టం
- ఇప్పటివరకు జరిపిన నియామకాల్లో ఎంత మంది మహిళలకు ఉద్యోగాలు లభించాయి అన్నదానిపై వైట్ పేపర్ విడుదల చేయాలి
- జీవో 3 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు తీవ్ర నష్టం
- సోనియా, ప్రియాంకా గాంధీలేమో పార్లమెంటుకు వెళ్లాలి... కానీ తెలంగాణ మహిళలకు ఉద్యోగాలు లేక వంటింటికి పరిమితం కావాలా ?
- ముఖ్యమంత్రికి ప్రజా వాణి వినిపించదు, ఢిల్లీ వాణి మాత్రమే వినిపిస్తుంది
- ఇందిరా పార్కు వద్ద ధర్నాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, (వెలుతురు):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓటుకు నోటు కేసు మీద ఉన్న శ్రద్ధ ఆడపిల్లల ఉద్యోగాలపై లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. నియామకాల్లో మహిళల రిజర్వేషన్లను హరించే జీవో 3ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు



జరిపిన నియామకాల్లో ఎంత మంది మహిళలకు ఉద్యోగాలు లభించాయి అన్నదానిపై వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో 3 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఈ అంశంపై త్వరలో గవర్నర్ ను కలవబోతున్నట్లు ప్రకటించారు.

జీవో 3కు వ్యతిరేకంగా భారత జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్సీ కవిత పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... సాధారణంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఉత్సవాలు చేసుకుంటారని, కానీ ఈ సారి తెలంగాణలో పరిస్థితి వేరుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు కూడా ధర్నా చేయాల్సిన దౌర్భార్య స్థితిని ప్రభుత్వం కల్పించిందని మండిపడ్డారు.

1996లో తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఇంకా పెంచుకున్నామని, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసు నియామకాల్లో కూడా రిజర్వేషన్లను కల్పించిందని, మార్కెట్ కమిటీ పదవుల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు.

కేసీఆర్ తీసుకున్న చర్యల వల్ల యూనివర్సిటీల్లో మహిళల సంఖ్య పెరిగిందని, మహిళలకు హాస్టళ్ల సంఖ్యను కూడా పెంచారని చెప్పారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ హయాంలో లక్షా 66 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తే 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించామని వివరించారు.

కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరాల నుంచి ఉన్న హక్కులను కొల్లగొట్టిందని ధ్వజ మెత్తారు. నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీం కోర్టు 2022లో తీర్పు ఇచ్చిందని, దాన్ని అమలు చేయాలని తెలంగాణ హైకోర్టు కూడా చెప్పిందని, కానీ ఆ తీర్పు అమలు చేస్తే ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది కాబట్టి అమలు చేయబోమని ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేసీఆర్ తేల్చిచెప్పారని వివరించారు.

హైకోర్టులో పెండింగ్ లో ఉన్న కేసును రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉపసంహరించుకుందని పేర్కొన్నారు. "ఆడపిల్లల శవాల మీద పేలాలు ఏరుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చింది. వ్యక్తిగత కారణాలతో మరణించిన ఆడపిల్లల ఉదంతాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుంది. విద్యార్థులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఇప్పుడు అన్యాయం చేస్తున్నది. " అని వ్యాఖ్యానించారు. 33 శాతం రిజర్వేషన్లను హరిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో 3ను జారీ చేసిందని గుర్తు చేశారు.

గురుకులాల నియామకాల్లో జీవో 3ను అమలు చేయడం వల్ల మహిళలకు కేవలం 12 శాతం మాత్రమే రిజర్వేషన్లు లభించాయని స్పష్టం చేశారు. జీవో 3 వల్ల నష్టం జరుగుతోందనడానికి ఇదే నిదర్శనమని తెలిపారు. ఇక ముందు వచ్చే నోటిఫికేషన్లలో కూడా పరిస్థితి ఇలానే ఉండబోతుందని అన్నారు. కాబట్టి జీవో 3ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవోను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని, ముఖ్యమంత్రిని నిద్రపోనివ్వబోమని తేల్చిచెప్పారు. గురుకులా నియామకాల్లో వికలాంగులకు ఇవ్వాల్సిన 4 శాతం రిజర్వేషన్లు కూడా ఇవ్వలేదని




లేవనెత్తారు.

"సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన వ్యక్తి. ఆ కేసులో హైకోర్టులో ఓడిపోతె సుప్రీం కోర్టుకు పోతాడు. అక్కడ వ్యతిరేకంగా వస్తే రివ్యూ పిటిషన్ వేస్తాడు. కానీ ఆడపిల్లల కేసు విషయంలో మాత్రం ఎవరినీ సంప్రదించలేదు. ఓటుకు నోటు కేసు మీద ఉన్న శ్రద్ధ ఆడపిల్లల ఉద్యోగాల విషయంలో ఎందుకు లేదు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నియామకాల్లో మహిళల రిజర్వేషన్ల కోసం హైకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని, అవసరమైతే సుప్రీం కోర్టుకు కూడా వెళ్లాలని డిమాండ్ చేశారు.

మహిళలకు రూ. 500కే సిలిండర్ ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పిందని, అంటే మహిళలకు ఉద్యోగాలను ఎగరగొట్టి వంటింట్లో కూర్చోబెట్టాలని ఉద్దేశించే కాంగ్రెస్ ఆ హామీ ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రగతి నిరోధక మహిళా వ్యతిరేకిగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.

ప్రభుత్వంలో పారదర్శకం లేదని, ముఖ్యమంత్రి ప్రజలను కలవడం లేదని విమర్శించారు.

ముఖ్యమంత్రికి ప్రజా వాణి వినిపించదని, కేవలం ఢిల్లీ వాణి మాత్రమే వినిపిస్తుందని చెప్పారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ మాత్రం పార్లమెంటుకు వెళ్లాలి కానీ తెలంగాణ మహిళలు మాత్రం వంటింటికి పరిమితం కావాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జీతాలు రావడం లేదని ఆశా, అంగన్వాడీ వర్కర్లు, 108 వర్కర్లు చెబుతున్నారని ప్రస్తావించారు.

కాళేశ్వరంలో నిండుకుండలా నీళ్లు ఉన్నా కూడా ఆ నీళ్లను పొలాలకు మలిపే తెలివిలేని ప్రభుత్వం ఉండడం మన దౌర్భాగ్యమని అన్నారు. రైతు బంధు నిధులను పంపిణీ చేయడం లేదని, 100 రోజుల తర్వాత ప్రతీ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. బీసీ కులగణన కోసం తూతూమంత్రంగా తీర్మానం ఆమోదించారని పేర్కొన్నారు. ఆడబిడ్డలుగా పుట్టినవాళ్లకు అంబేద్కర్ హక్కులు ఇచ్చారని కొనియాడారు.

"తొందరపాటు నిర్ణయాలు తీసుకొని పూటకో మాట మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి గారు రేసు గుర్రం కాదు.. గుడ్డిగుర్రంలా కనిపిస్తున్నరు. కేసీఆర్ ను ఆడిపోసుకోవడం మానేసి ఆడబిడ్డలకు అన్యాయం చేసే జీవో3ను వెనక్కి తీసుకోవాలని ధర్నా చౌక్ వేదికగా డిమాండ్ చేస్తున్నా. ఎవరైనా ధర్నాలు చేసుకోవచ్చునని చెప్పి..మూడు రోజులు నాన్చి ఆలస్యంగా పర్మిషన్ ఇచ్చారు.. ఇదేనా ప్రజా పాలన అంటే..?ధర్నాకు హాజరయ్యేందుకు వస్తున్న ఆడబిడ్డలను అరెస్ట్ చేస్తే సమస్య పరిష్కారం కాదని గుర్తుంచుకోండి" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు దేవి ప్రసాద్, రాజీవ్ సాగర్, గజ్జల నగేష్, తాడురి శ్రీనివాస్, అనిల్ కుర్మాచలం, గెల్లు శ్రీనివాస్, టీయస్పీఎస్సి మాజీ సభ్యురాలు సుమిత్ర తనోబా , BRS రాష్ట్ర నాయకులు ముఠా జై సింహా, యుపిఎఫ్ కన్వీనర్ గట్టు రామచంద్ర రావు , కో కన్వీనర్ రాజారాం యాదవ్, కోలా శ్రీనివాస్, ఆర్వి మహేందర్, బొల్లా శివ శంకర్ , భారత్ జాగృతి జనరల్ సెక్రెటరీ నవీన్ ఆచారి, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి మంచాల, స్టేట్ సెక్రెటరీ అనంతుల ప్రశాంత్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు నరేందర్ యాదవ్ మరియు నాయకులు పాల్గొన్నారు.





# జాలీగా.. బాలి వెళ్లొద్దామా...



నేలతల్లికి పచ్చని చీర చుట్టినట్టు పరుచుకున్న వరిచేలు, గత వైభవానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన పురాతన కట్టడాలు, అణువణువునా ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఎన్నో ఆలయాలు, నోరూరించే రుచులతో ఆహార ప్రియులను కట్టిపడేసే వంటలు, అనేక రకాల జాతులకు చెందిన వానరాలకు ఆలావాలమైన అడవులు....ఇన్ని ప్రత్యేకలతో బాసిల్లుతుంది కాబట్టే బాలి పర్యాటకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. హనిమూన్ వెళ్లే జంటలకయినా, కుటుంబంతో ఆనందంగా విహారానికైనా, చివరకూ ఒంటరి పక్షులకయినా చక్కటి అనువైన ప్రదేశం బాలి. ఇండోనేషియాకు ప్రధాన ఆదాయ వనరుగా బాసిల్లితున్న బాలి ఒక ద్వీపం. మరి ఒకసారి అక్కడి ప్రత్యేకలతను చూసొద్దాం పదండి...



**ఆధ్యాత్మికం...**

బాలిలో దాదాపు 20వేలకు పైగా ఆలయాలు ఉన్నాయి. వీటన్నింటిని సందర్శించుకోవాలంటే ఈ వేసవి సెలవులు సరిపోవు. కాబట్టి ముఖ్యంగా చూడాల్సిన ఆలయాల జాబితాను తయారు చేసుకుని దాని ప్రకారం దర్శించుకుంటే బాగుంటుంది. వీటిలో సముద్రం మధ్యలో కొండ శిఖరం మీద వెలసిన 'తనాహ లాట్' ఆలయం, సముద్ర జీవుల ప్రదర్శనశాల, అగ్ని చుట్టూ నృత్యం చేసే కళాకారులతో అబేధ్యమైన కొండ మీద వెలసిన మరో ఆలయం 'ఉలువాటు'. బాలీయులు ఎక్కువగా సందర్శించే మరో ప్రముఖ ఆలయం 'మాతృ ఆలయం'. ఈ ఆలయాలను తప్పక సందర్శించాలి.

**ఆహారం...**

భోజన ప్రియులకు చక్కటి విహార స్థలం బాలి. ఇక్కడ వడ్డించే ఆహారంలో ప్రధానంగా ఉండేవి కొబ్బరి, మసాలాలతో కూడిన మాంసం, సముద్ర ఆహారం. ఇక్కడి ప్రత్యేక వంటకాలు సతాయ్ (వేయించిన మాంసం), బాబీ గులింగ్ (ఉప్పు చల్లి వేయించిన పంది మాంసం), నాసీ గోరెంజ్ (సుగంధ ద్రవ్యాలు, మాంసం, కొబ్బరి, బియ్యంతో కలిపే వండే బాలీ ప్రత్యేక సంప్రాదాయ వంటకం).

**ఊయలలో విహరిద్దాం...**

బాలి వెళ్లిన వారు ఎవరైనా తప్పక సందర్శించాల్సింది, ప్రయత్నించి చూడాల్సినవి ఊయలలు. 20మీటర్ల ఎత్తులో గాలిలో ఊగుతూ సముద్రాన్ని, ఆకాశాన్ని, అడవిని చూడటం ఒక వింత అనుభూతి. బాలిలోని 'ఉబుద్' ప్రాంతం ఈ ఊయలలకు ప్రసిద్ధి. ట్రెక్కింగ్, సీతాకోక చిలుకల ఉద్యావనవనానికి సమీపంలో ఉన్న ఉబుద్‌లో నాలుగు చోట్ల నాలుగు వేర్వేరు ఎత్తుల్లో ఉన్న ఈ ఊయలలను సాహిసికులు సందర్శించకుండ ఉండలేరు.

**వరి మడులు...**

ద్వీపం అంతా పరుచుకున్న పచ్చటి వరిమడులు కనులవిందుగా ఉంటాయి. ఉబుద్స్ తెగలల్లాంగ్, తబనాన్స్ జతిలువిహ ఈ వరిమడులకు ప్రసిద్ధి గాంచాయి. ఫోటోగ్రాఫి అంటే ఆసక్తి ఉన్న వారు తమ కెమరాలకు పని చెప్పి అద్భుతమైన దృశ్యాలను బంధించవచ్చు.

**కోతులకు అడ్డా ఉబుద్ అడవి...**

విభిన్న జాతులకు చెందిన కోతులకు ప్రసిద్ధి ఈ సంరక్షణా కేంద్రం. 'పెడంటిగల్'లో ఉన్న ఈ అడవిలో అడవి అందాలను ఆస్వాదిస్తూ వెళ్తు కోతులను చూడొచ్చు, స్వయంగా వాటికి మనమే ఆహారాన్ని పెట్టవచ్చు.

# అక్కడ...పురుషులకు నో ఎంట్రీ!

పురుషుల్లేని ప్రపంచంలోకి వెళిపోవాలని ఏదో ఒక క్షణంలో కొంతమంది మహిళలైనా అనుకొని ఉంటారు. అలాంటి వారి కోసమే ఏకంగా ఓ దీవి ఉందట. దాని పేరే 'సూపర్ షి ఐలాండ్'. ఈ దీవికి చేరుకోవాలంటే మీరు ఫిన్‌లాండ్ వెళ్లాల్సిందే. అమెరికాకు చెందిన క్రిస్టినా రోత్ అనే మహిళా వ్యాపారవేత్తకు ఈ



ఐడియా తట్టింది. ఓ కన్సెల్టింగ్ సంస్థకు సీఈవోగా పనిచేసిన రోత్ కొన్నాళ్ల క్రితం రాజీనామా చేసి ప్రపంచాన్ని చుట్టడం మొదలుపెట్టారు.

అప్పుడే ఎంతో మంది మహిళలను కలుసుకొని, వారి కష్టాలను తెలుసుకున్నారు. ఇదే క్రమంలో తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి ఫిన్‌లాండ్‌కు వెళ్లిన రోత్, అక్కడ ఓ దీవిని చూశారు.. వెంటనే నచ్చేసి కొనుగోలు చేశారు. మహిళల కోసమే ప్రత్యేకంగా ఆ దీవిలోనే రిసార్ట్ ఓపెన్ చేశారు. ఇదే ఇప్పుడు క్రేజీ న్యూస్. అన్నట్టు అక్కడికి వెళ్లాలంటే వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలి. ప్రస్తుతం వీవీఐపీలకు మాత్రమే ఎంట్రీ ఉంది. జూలై 1 నుంచి సాధారణ ప్రజలందరికీ ఈ దీవి అందుబాటులోకి వస్తుందట. అయితే మద్యపానానికి అనుమతి లేదు.

# సౌదీ పర్యాటకానికి ఈవీసా

సౌదీ అరేబియా వెళ్లాలంటే అందరికీ కుదిరేది కాదు. అక్కడికి పనిచేయడానికి వెళ్లే ఉద్యోగులు, కార్మికులు, మక్కా మదీనా పుణ్యక్షేత్రాలను దర్శించే ముస్లిం మతస్థులకు మాత్రమే వీసాలు మంజూరు చేసేది సౌదీ ప్రభుత్వం. అందుకే ఆ దేశం కూడా తన నిబంధనలను సడలించింది. కింగ్‌డమ్ టవర్, రాయల్ ఎయిర్ ఫోర్స్ మ్యూజియం... ఆ దేశంలో చూడటానికి ఎన్నో ప్రదేశాలు ఉన్నాయి. సంగీత విభావరులు, రేసింగ్, ఫుట్‌బాల్ లాంటి క్రీడా వేడుకలకు హాజరయ్యే అభిమానుల కోసం తొలిసారిగా ప్రత్యేకంగా ఈవీసా జారీ చేయనుంది సౌదీ ప్రభుత్వం. దీని పేరు 'షరెక్'. సాంస్కృతిక, పర్యాటక రంగాల్లో ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి ఈ వీసా ఉపయోగపడుతుందని సౌదీ భావిస్తోంది.

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**

ఈ వీసాతో సౌదీలో ఎక్కడికైనా వెళ్లే అనుమతి ఉంటుంది. ఎలాంటి నిబంధనలూ ఉండవు. దీని ఖరీదు 170 డాలర్లు ( సుమారు రూ. 13 వేలు). దీనికి కోసం ఎంబసీల చుట్టూ తిరగాల్సిన పని లేదు. ఆన్‌లైన్‌లో మీ వ్యక్తిగత వివరాలు, పాస్‌పోర్టు కాపీని, పాస్‌పోర్టు ఫొటోను విదేశీ వ్యవహారాల శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి అప్‌లోడ్ చేసి, ఈవీసా రుసుము చెల్లిస్తే చాలు. అన్ని వివరాలు పరిశీలించి, ఈ వీసాను మీ మెయిల్‌కి పంపిస్తారు.



## ప్లానింగ్‌తో యాత్రల
# ఖర్చు ఆదా!

అమెరికన్ డాలర్‌కూ, భారతీయ రూపాయికీ మధ్య వ్యత్యాసం రోజురోజుకూ పెరిగిపోతోంది. కానీ, దీని ప్రభావం విదేశీ పర్యటనలకు వెళ్ళాలనుకుంటున్న భారతీయుల మీద పెద్దగా కనిపించకపోవడం విశేషమే. అయితే, ప్రస్తుత సీజన్‌లో విదేశాలకు వెళ్ళడం కోసం సమాచారం కోరే, బుకింగ్స్ చేసుకొనే వారి సంఖ్య తగ్గకపోయినా, బడ్జెట్ విషయంలో కాస్త ఆలోచిస్తున్న ధోరణి కనిపిస్తోందని పర్యాటక సంస్థలు చెబుతున్నాయి. ఇంకా తమ విదేశీ యాత్రల కోసం పూర్తి ప్రణాళిక వేసుకోని వారికోసం కాక్స్ అండ్ కింగ్స్ ట్రావెల్ ఆపరేటింగ్ సంస్థ రిలేషన్‌షిప్స్ హెడ్ కరణ్ ఆనంద్ అందిస్తున్న టిప్స్:

**గ్రూపే బెస్ట్:**

అంతర్జాతీయ పర్యాటక గమ్యాలకు బుకింగ్ చేసుకుంటున్నప్పుడు, గ్రూప్ టూర్లను ఎంపిక చేసుకోండి. దీనివల్ల మీ ట్రిప్ ఖర్చు బాగా తగ్గుతుంది. వ్యక్తిగత టూర్లకీ వీటికీ తేడా ఏమిటంటే, గ్రూప్ టూర్లలో... వసతి, రవాణా, బ్రేక్‌ఫాస్ట్, టూర్ మేనేజర్, వివిధ ప్రదేశాలకు ప్రత్యేకంగా చేరుకొనే సదుపాయం... ఇలా మీకు ఎన్నో సౌకర్యాలు కలిసి ఉంటాయి. అన్ని సౌకర్యాలూ కలిసి ఉన్న గ్రూప్ టూర్ల వల్ల మీకు ఆదా అయ్యే మొత్తాలను భోజనాలకూ, షాపింగ్‌కూ, ఖాళీ సమయాల్లో ఇతర కార్యకలాపాలకూ ఖర్చు పెట్టుకోవచ్చు.

**ముందే చెల్లించండి:**

విదేశీ ప్రయాణ ఖర్చుల్ని తగ్గించుకోవాలంటే, ముందుగానే బుకింగ్స్ చేసుకోవాలి. చెల్లింపులు కూడా ముందే జరిపెయ్యాలి. చాలామంది ముందు బుకింగ్ చేసుకొని తరువాత చెల్లించవచ్చని భావిస్తూ ఉంటారు. ఈలోపల విదేశీ మారకద్రవ్యంలో వచ్చిన తేడా కారణంగా వసతి, భోజనాలు, సైట్ సీయింగ్, టికెట్ బుకింగ్ లాంటి వాటిపై అదనపు మొత్తాలు చెల్లించాల్సి రావచ్చు. ప్యాకేజీకి అయ్యే మొత్తాన్ని ముందే చెల్లించడం వల్ల తరువాత ధరల్లో మార్పులు వచ్చినా వాటి ప్రభావం ఉండదు.

**గో ఇన్‌డైరెక్ట్:**

ఏ గమ్యానికైనా నేరుగా చేరుకొనే విమానాల ఛార్జీలు అదే మార్గంలో నడిచే ఇన్‌డైరెక్ట్ విమానాల కన్నా సాధారణంగా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, హైదరాబాద్ నుంచి నేరుగా లండన్‌కు విమానంలో వెళ్ళడానికి బదులు, దుబాయ్ మీదుగా లండన్ వెళ్తే, మొత్తం ఛార్జీల్లో 10 నుంచి 15 శాతం ఆదా అవుతుంది.



**శివార్లు ఉత్తమం:**

నగరం మధ్యలో చౌక బడ్జెట్ హోటళ్ళు మీకు దొరకనప్పుడు, శివార్లలో బస చేస్తే డబ్బు ఆదా అవుతుంది. కొంచెం సేపు ప్రయాణం చెయ్యడానికి మీకు ఎలాంటి ఇబ్బందీ లేకపోతే, మీ వసతి ఖర్చుల్లో అదనంగా 10 నుంచి 15 శాతం ఆదా చేసుకోవచ్చు.

**స్టార్లు తగ్గినా ఇబ్బంది లేదు:**

విదేశాల్లో ప్రయాణిస్తున్నప్పుడు, అయిదు నక్షత్రాల హోటళ్ళకు బదులు మూడు లేదా నాలుగు స్టార్ల హోటళ్ళలో బస చేయడం డబ్బు ఆదాకు ఉత్తమమైన మార్గం. ముఖ్యంగా యూరప్, ఆస్ట్రేలియా దేశాల్లోని త్రీ స్టార్ హోటళ్ళలో పర్యాటకులకు అద్భుతమైన గదులు, సేవలు, సౌకర్యాలు లభిస్తాయి. కాబట్టి, మీరు డబ్బు ఆదా చేసుకోవాలనుకున్నప్పుడు ఫైవ్ స్టార్ హోటళ్ళను ఎంచుకోకపోవడమే మంచిది.

**ఈ దేశాల గురించి ఆలోచించండి:**

విదేశాలకు వెళ్ళాలనుకుంటున్నారు, కానీ ఎక్కడికో ఇంకా నిర్ణయించుకోలేదా? అయితే రూపాయి మారకం రేటు స్థిరంగా ఉన్న దక్షిణాఫ్రికా, టర్కీ, రష్యా, సింగపూర్, మలేసియా, థాయిలాండ్, దుబాయ్, హాంకాంగ్ లాంటి దేశాలను పరిగణనలోకి తీసుకోండి. ఇండోనేసియా, కంబోడియా, ఉజ్బెకిస్తాన్, శ్రీలంకా లాంటి దేశాలు కూడా అద్భుతమైన కన్వర్షన్ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి.

# తెలంగాణలో ఆ ప్రదేశాలు చాలా ఆహ్లాదకరం

## పర్యాటకానికి ప్రత్యేక ప్యాకేజీ
## పది ప్రదేశాల సందర్శన.. ప్రారంభించిన టీటీడీసీ

ఎండలు మండిపోతున్నాయి. ఇంట్లో ఉండాలంటే బోర్ కొడుతోంది. ఒక్కటే ఉక్కపోత. పాఠశాలలు కళాశాలలకు సెలవులు ఇచ్చేశారు. ఈ వేసవిలో నాలుగైదు రోజులు ఎటైనా వెళితే ఎంత బా గుండు.. అని ఎవరికైనా అనిపిస్తుంది. కానీ ఎక్కడికెళ్లాలి? ఎలా వెళ్ళాలి? ఎంత ఖర్చవుతుంది? ఇవన్నీ ప్రశ్నలే.. సంపన్నుల సంగతి సరేసరి. వారికి సొంత కార్లు ఉంటాయి. అయితే పేద, మధ్య తరగతి కుటుంబాలకు మాత్రం ఎక్కడి వెళ్ళాలన్నా ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (టీఎస్‌టీడీసీ) ప్రత్యేక ప్యాకేజీని ఇటీవలే ప్రారంభించింది. ఇ ఒదులో తక్కువ ఖర్చుతో రెండురోజుల పాటు వరంగల్, ఇ కరీంనగర్ జిల్లాల్లోని పది పర్యాటక ప్రాంతాలను చుట్టిరావచ్చు. ఏసీ బస్సు. ఒక రోజు హోటల్ బస. దేవాలయాలతో పాటు సరస్సులు, అందమైన ప్రదేశాలు, ప్రాచీన కట్టడాలను కలిపి ఈ టూర్ ప్యాకేజీని సంస్థ రూపొందించింది.

పది ప్రదేశాలు

ఈ ప్యాకేజీ పర్యటనలో భాగంగా రూ. 85,500 కోట్ల వ్యయంతో భారీ ఎత్తున నిర్మిస్తున్న కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు (కేఎల్‌ఐపీ)ను దర్శించవచ్చు. 37 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్న ఈ ప్రాజెక్టు శరవేగంగా నిర్మాణం జరుగుతోంది. ప్రాజెక్టు నిర్మా ణం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. దీనిని చూడడానికి తెలంగాణ నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. పర్యటనలో భాగంగా ఇక్కడ పెద్ద ఎత్తున నిర్మాణం అవుతున్న బ్యారేజీలు, రిజర్వాయర్లు, సర్జ్ పూల్స్, సొరంగాలు, కాలువలు, పంప్‌హౌస్‌లను చూడవచ్చు. ప్రజల ఆసక్తిని దృష్టిలో పెట్టుకుని టీఎస్‌టీడీసీ ప్రత్యేకంగా ఈ టూర్ ప్యాకేజీకి రూపకల్పన చేసింది.

ఈ యాత్రలో భాగంగా యాదాద్రి జిల్లాలోని యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం, హన్మకొండలోని వేయిస్తంభాలగుడి, భద్రకాళి దేవాలయం, భూపాలపల్లి జయశంకర్ జిల్లా వెంకటాపూర్‌లోని రామప్ప, లక్నవరం, కాళేశ్వరం, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కోటిలింగాలు, ధర్మపురి, కొండగట్టు, వేములవాడ, సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని



పావిద్యా సరస్వతి దేవాలయాలను సందర్శించవచ్చు. ఈ టూర్ పాప్రతీ శనివారం ఉదయం 7.30 గంటలకు హైదరాబాద్‌లో ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుంది. మర్నాడు ఆదివారం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోవడంతో ముగుస్తుంది. శనివారం రాత్రి 10.30 కాళేశ్వరంలోని హరిత హోటల్‌లో బస కల్పిస్తారు. ఈ ప్యాకేజీ టూర్‌ను www. tstdc ద్వారా ఆన్‌లైన్‌లో లేదా టీఎస్‌టీడీసీ కౌంటర్లు, టీఎస్‌టీడీసీ అధీకృత బుకింగ్ ఏజెంట్ల ద్వారా రిజర్వు చేసుకోవచ్చు.

## నందమూరి బాలకృష్ణ, బాబీ కొల్లి కాంబోలో 'ఎన్‌బికె109' గ్లింప్స్

భారతదేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన కథానాయకులలో నందమూరి బాలకృష్ణ ఒకరు. ఆయన సినిమాలు మాస్, స్టైలిష్, యాక్షన్ సన్నివేశాల కలబోతతో సంపూర్ణ వినోదాన్ని పంచేలా ఉంటాయి. అద్భుతమైన మాస్ డైలాగ్ డెలివరీ మరియు రాయల్ లుక్స్ కారణంగా అభిమానులు ఆయనను 'నటసింహ' అని ప్రేమగా పిలుస్తారు. ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న బాలకృష్ణ, ఇప్పుడు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లితో చేతులు కలిపారు. రచయిత, దర్శకుడు బాబీ తన సినిమాల్లో హీరోలను కొత్తగా చూపిస్తుంటారు. అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు మెచ్చేలా ఆయన హీరోల పాత్రలను మలిచే తీరు మెప్పిస్తుంది. ఇప్పుడు బాలకృష్ణతో ఆయన కలిసి పని చేస్తుండటం.. సినీ ప్రియుల్లో మరియు నందమూరి అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. వీరి కాంబినేషన్ లో కూల్ మాస్ యాక్షన్ బ్లాక్ బస్టర్ రావడం ఖాయమనే అంచనాలు అందరిలో నెలకొన్నాయి. మార్చి 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని '%చీదీఖ%109'(వర్కింగ్ టైటిల్) నుండి చిత్ర బృందం ఫస్ట్ గ్లింప్స్ ను విడుదల చేసింది. బాలకృష్ణ-బాబీ కాంబినేషన్ కారణంగా ఇప్పటికే ఏర్పడిన భారీ అంచనాలను.. ఈ గ్లింప్స్ మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంది. యాక్షన్ సీక్వెన్స్ తో రూపొందించిన గ్లింప్స్ లో నందమూరి బాలకృష్ణను దర్శకుడు బాబీ "నేచురల్ బోర్న్ కింగ్"గా చూపించారు. కూల్‌గా, ప్రశాంతంగా కనిపిస్తూనే తనదైన శైలిలో పవర్ ఫుల్ డైలాగ్ తో అదరగొట్టారు బాలయ్య. ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ కూలెస్ట్ మరియు క్రూయలెస్ట్ గా కనిపిస్తారని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజాగా విడుదలైన గ్లింప్స్ దానికి రుజువులా ఉంది. బాలకృష్ణ తన టూల్ బాక్స్‌లో ఆయుధాలతో పాటు మాన్షన్ హౌస్ ఆల్కహాల్ బాటిల్ ని తీసుకెళ్లడం మనం చూడవచ్చు.






## 'భైరవ'గా ప్రభాస్

**విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఎపిక్ సాగా 'కల్కి 2898 AD. మహా శివరాత్రి శుభ సందర్భాన్ని పురస్కరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా వున్న ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర పేరును 'భైరవ'గా పరిచయం చేశారు మేకర్స్.'కల్కి 2898 ఎడి' టీమ్ సోషల్ మీడియాలో ఇదే విషయాన్ని అనౌన్స్ చేస్తూ.. "కాశీ భవిష్యత్తు వీధుల నుంచి 'భైరవ'ని పరిచయం చేస్తున్నాము" అని పేర్కొన్నారు.**


ప్రభాస్ దృఢమైన శరీరాకృతితో కాల భైరవ వలె విధ్వంసకరంగా కనిపిస్తుండగా, బ్యాగ్ గ్రౌండ్ లో భవిష్యత్తు కాశీ కనిపిస్తోంది. ఆధ్యాత్మిక భూమిని అటువంటి స్థితిలో చూడటం అన్ బిలివబుల్ గా వుంది. ప్రభాస్ స్పోర్ట్స్ పోనీటైల్ తో కనిపించారు. అతని డ్రెస్సింగ్ స్టైల్ కూడా బాగా అడ్వాన్స్‌డ్‌గా ఉంది. టెక్నో షేడ్స్ ధరించడంతో పాటు చేతిపై పచ్చబొట్టు ఉంది. కల్కి 2898 ఎడి కథ 3101 బిసిఇలో మహాభారత పురాణ సంఘటనల నుండి 2898 ఎడి కాలల మధ్య వుంటుంది. వైజయంతీ మూవీస్‌పై అశ్వినీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం ఇటలీలో జరుగుతోంది. అద్భుతమైన ప్రదేశాలలో ప్రభాస్, దిశా పటానీలపై ఒక పాటను చిత్రీకరిస్తున్నారు.



## రామ్‌చరణ్ సరసన జాన్వీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి పాన్ ఇండియా చిత్రం ఆర్‌సి16 కోసం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చి బాబు సానాతో జతకట్టబోతోన్న విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై అత్యంత భారీ బ్జడెట్, భారీ స్థాయిలో వెంకట సతీష్ కిలారు నిర్మించనున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన నటించే హీరోయిన్ విషయంలో గత కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ఫైనల్‌గా ఈ సినిమాలో హీరోయిన్‌ని మేకర్స్ ఫిక్స్ చేశారు. అతిలోకసుందరి, దివంగత నటి శ్రీదేవి తనయ జాన్వీకపూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా ఫిక్సయింది. ఈ విషయాన్ని మేకర్స్ జాన్వీ కపూర్ పుట్టినరోజును పురస్కరించుకుని అధికారికంగా తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో జాన్వీ నిండైన చీర కట్టులో దర్శనమిస్తున్నారు.

ఈ అధికారిక ప్రకటనతో.. ఆర్‌సి16 హీరోయిన్ విషయంలో మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. అద్భుతమైన సాంకేతిక నిపుణులు పని చేస్తున్న ఈ చిత్రానికి ఉత్తరాంధ్ర స్లాంగ్‌లో డైలాగ్‌లను అనర్గళంగా చెప్పగల నటీనటుల అన్వేషణను ఇటీవల యూనిట్ జరిపింది. ప్రముఖ తారాగణం నటించనున్న ఈ సినిమా కోసం బుచ్చిబాబు యూనివర్సల్ అప్పీల్ ఉండే పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.



## మహా శివరాత్రి సందర్భంగా 'కన్నప్ప' ఫస్ట్ లుక్

మహాశివరాత్రి పర్వదినాన "కన్నప్ప" ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. కన్నప్పగా విష్ణు మంచు అందరినీ ఆకట్టుకునేలా ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇన్ని రోజులుగా కన్నప్ప నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ ఒకెత్తు అయితే.. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ మరో ఎత్తు అన్నట్టుగా సినిమాపై మరింత హైప్ పెరిగింది. "కన్నప్ప" ఓ దృశ్యం కావ్యంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఒక ధైర్యవంతుడైన యోధుడు, శివుని భక్తుడైన కన్నప్ప కథను తెరపైకి తీసుకొస్తున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం తరతరాలుగా అందరిలోనూ స్ఫూర్తిని నింపుతూ ఉంటుంది. విష్ణు మంచు ఇంత గొప్ప పాత్రను అంతే గొప్పగా పోషిస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ కన్నప్ప కథను సంపూర్ణంగా చెప్పేస్తోంది. ఈ పోస్టర్ పాత్రలోని ధైర్యం, కారెక్టర్లోని డెప్త్, ఇంటెన్సిటీని చూపిస్తోంది. ఈ ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా ఎప్పటికీ చెరిగిపోని ముద్రను వేసేలా ఉంది. బాక్సాఫీస్‌పై విష్ణు మంచు ఆ విల్లు ఎక్కుపెట్టినట్టుగా కనిపిస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. కన్నప్పపై భారీ అంచనాలుండగా.. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మరింత బజ్ పెరిగింది. కన్నప్పను తెరపై చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 'ఓదెల 2' నుంచి శివశక్తిగా తమన్నా

సూపర్‌హిట్ ఓటీటీ చిత్రం ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ అయిన ఓదెల 2 చిత్రం ఇటీవలే కాశీలో గ్రాండ్ గా ప్రారంభమైయింది. అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది క్రియేటర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి మధు హై బడ్జెట్ తోనిర్మిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలో శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్ గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. నాగ సాధువులా వేషం ధరించి, ఒక దండము, మరో చేతిలో డమరుడు, నుదుటిపై పసుపు బొట్టు, దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతంగా దర్శనమిస్తున్నారు. కాశీ ఘాట్‌లపై నడుస్తూ, ఆమె కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపిస్తున్నారు. ఇది అన్ బిలివబుల్ మేక్‌ఓవర్, ఫస్ట్‌లుక్ అందరినీ ఆకట్టుకుంది. నిజంగా శివరాత్రికి ఇది పర్ఫెక్ట్ ట్రీట్. ఓదెల 2 గ్రామం చుట్టూ కేంద్రీకృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా వుండబోతున్నాయి.



## మార్చి 25న దేశవ్యాప్తంగా బీజేపీ ప్రచారం

### ఎన్నికల సభలతో పాటు రోడ్ షోలు నిర్వహణ

### నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసిన బీజేపీ

**న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు):** మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ పావులు కదుపుతోంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తోన్న ప్రధాని మోదీ విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. ఇక రానున్న లోక్ సభ ఎన్నికల శంఖారావాన్ని ప్రధాని మోదీ హెూలీ తర్వాత మార్చి 25న దేశవ్యాప్తంగా ప్రచారం ప్రారంభించనున్నారు. ఇందులో భాగంగా మోదీ ఎన్నికల సభలతో పాటు రోడ్ షోలు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 150 ఎన్నికల సభలు, రోడ్ షోలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. అటు దక్షిణ భారతదేశంలో 35



నుంచి 40 సభలు, సమావేశాలు నిర్వహించేలా ప్రణాలికలను రూపొందించారు. అటు అస్సాంలో 1 లేదా 2 సభలుకు బీజేపీ ప్లాన్ చేసింది. ఇక ఉత్తర్ ప్రదేశ్‌లో 15కు మించి సభలు, రోడ్ షోలు ప్లాన్ చేశారు. ప్రధాని మోదీ వారణాసి నుంచి పోటీ చేస్తున్న నేపథ్యంలో నామినేషన్ దాఖలు చేసే రోజు రోడ్ షో నిర్వహించనున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని కాన్పూర్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, ఝాన్సీ, ప్రయాగ్‌రాజ్, మొరాదాబాద్, మీరట్, బరేలీ, ఆగ్రాలలో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు.ఇక మోదీతో పాటు హెూంమంత్రి అమిత్ షా, సీఎం యోగి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ యూపీ సహా దేశవ్యాప్తంగా సభల్లో పాల్గొననున్నారు. అటు మధ్యప్రదేశ్‌లో సీఎం మోహన్ యాదవ్ ప్రచారాన్ని ముందుండి నడిపించనున్నారు. ఇక అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిశ్వ శర్మతో పాటు ఎంపీ సీఎం ఉత్తర్ ప్రదేశ్, బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు.

## మణిపూర్‌లో మరో ఆర్మీ ఆఫీసర్ కిడ్నాప్

**మణిపూర్,మార్చి8(వెలుతురు) :** మణిపూర్‌లోఅధికారుల కిడ్నాప్‌ల పరంపర కొనసాగుతోంది. తాజాగా మరొక ఆర్మీ అధికారి కిడ్నాప్‌కు గురయ్యారు. మణిపూర్‌లో ఇది నాల్గో సంఘటన కావడం విశేషం. మణిపూర్‌లోని తౌబాల్ జిల్లాకు చెందిన జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్ కొన్సమ్ ఖేదా సింగ్‌ను శుక్రవారం ఉదయం 9 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు వాహనంలో వచ్చి ఇంట్లో ఉన్న ఆఫీసర్‌ను కిడ్నాప్ చేసి తీసుకెళ్లినట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. మణిపూర్‌లో గత ఏడాది మేలో సరిహద్దు రాష్ట్రంలో జాతి హింస ప్రారంభమైనప్పటి నుంచి అధికారి కిడ్నాప్ కావడం ఇది నాల్గోది. రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది సర్చ్ ఆపరేషన్ మొదలు పెట్టారు. జాతీయ రహదారిపై అన్ని వాహనాలను తనిఖీ చేస్తున్రు. ఎవరు కిడ్నాప్ చేశారో ఇంకా తెలియలేదని అధికారులు తెలుపుతున్నారు.

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని కోరా

### వద్దని కోరినట్లు దుష్ప్రచారం తగదు : సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ట్వీట్

**హైదరాబాద్,మార్చి8(వెలుతురు):** ఉద్యోగులకు జీతాలు ఇవ్వడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేస్తుండటం బాధాకరం అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని ఆయన ట్వీట్ చేశారు. తన ప్రసంగాన్ని తప్పు అర్థం వచ్చేలా ప్రచురించిన ఆ మీడియా సంస్థకు రిజాయిండర్ పంపించి, వార్తను సరిచేయించడం జరిగింది. అయినా కొందరు కావాలని ఉద్యోగులను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్దిపొందే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు.

ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తామనే ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పదే పదే నిలదీస్తూ వస్తున్నాను. అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగుల పక్షాన గొంతెత్తాను. ఎల్లపుడూ ఉద్యోగుల హక్కులకోసం అండగా నిలిచే నా పై కొందరు కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రభుత్వ ఉద్యోగులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను అని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఈ సందర్భంగా తాను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఉద్యోగులకు సంబంధించి నాలుగు కరువు భత్యాలు విడుదల చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంఎ÷-లాయ్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలి. పీఆర్సీ గడువు ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## ఖమ్మంలో నకిలీనోట్ల కలకలం

**ఖమ్మం,మార్చి8(వెలుతురు):** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారంలో నకిలీ నోట్లు కలకలం రేపుతున్నాయి. అర్ధరాత్రి సమయంలో కిష్టారం పెట్రోల్ బంక్ లో 5 వేల రూపాయల డీజిల్ కొట్టించుకొని గుర్తు తెలియని వ్యక్తులు పది రూ.500 నకిలీ నోట్లు ఇచ్చారు. వాటిని సిబ్బంది గుర్తించి వెంటనే కారును పట్టుకునేందుకు ప్రయత్నించడంతో సదరు వ్యక్తులు అక్కడి నుంచి కారుతో పరారయ్యారు. ఆ కారు ఖమ్మం వైపు నుంచి వచ్చిందని సిబ్బంది చెబుతున్నారు. బంకు సిబ్బంది ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నీలోఫర్‌లో ఆధునీకరించిన ఐసియూ

### రోటరీ సంస్థను అభినందించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,మార్చి8(వెలుతురు):** ప్రాణదానం చేసే దేవాలయం లాంటి నిలోఫర్ ఆస్పత్రికి సహకారం అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం అని మంత్రి సీతక్క అన్నారు. నిలోఫర్‌లో నవజాత శిశువుల చికిత్స కోసం ఆధునికీకరించిన ఐసీయూను సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ. 50 లక్షలు



వెచ్చించి ఐసీయూ ఆధునికీకరణకు సహకరించిన రోటరీక్లబ్‌ను అభినందించారు. కరోనా కాలంలో రోటరీక్లబ్ సేవలను తమ ఏజెన్సీ ప్రాంతప్రజల అవసరాల కోసం ఉపయోగించు కున్నామని గుర్తు చేశారు.

ప్రభుత్వం తరఫున ఎలాంటి సహకారం కావాలన్నా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, వైద్యులు వాణి, జ్యోతి రోటరీక్లబ్ మావెరిక్స్ అధ్యక్షురాలు వనశ్రీ, కార్యదర్శి దేశిని లక్ష్మీనారాయణ, రోటరీ గ్లోబల్ విజార్డ్ శ్రీవర్దన్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి వేడుకలు

### శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

### నదీతీరాల్లో పుణ్యస్నానాలు..ఆలయాల్లో అభిషేకాలు

**హైదరాబాద్,మార్చి8(వెలుతురు):** తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. శివనామస్వరంతో ఆలయాలన్నీ మార్మోగాయి. గోదావరి, కృష్ణానదుల్లో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకున్నారు. ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. వేములవాడ, కాళేశ్వరం, వేయిస్తంభాల గుడి, రామప్ప,శ్రీశైలం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ, వేములవాడ, కీసర ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఓం నమశ్శివాయా అనే మంత్రాక్షరితో కీసరగుట్ట దేదీప్యమానంగా వెలిగిపోతోంది. భక్తులు ఓం నమశ్శివాయా అంటూ శివుడిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భక్తులు ఉదయం నుంచే శివాలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మంత్రులు ఆయా ఆలయాల్లో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. శివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఓం నమఃశివాయ నామ స్వరణతో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. రాజరాజేశ్వర స్వామివారి దర్శనం కోసం అర్ధరాత్రి నుంచి భక్తులు బారులు తీరారు. ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసి భక్తులకు మహాలఘుదర్శనం కల్పిస్తున్నారు. రాజరాజేశ్వర స్వామి వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం పట్టు వస్త్రాలు సమర్పించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో శివరాత్రి శోభ సంతరించుకుంది. శైవక్షుత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వేయిస్తంభాల దేవాలయం, కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, కురవి వీరభద్రస్వామి, పాలకుర్తి సోమేశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంది. నల్లగొండ జిల్లాలోని శైవక్షేత్రాల్లో భక్తుల సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. చెర్వుగట్టు, పానగల్, వాడపల్లి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. నిజామాబాద్ జిల్లాలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. జిల్లాలోని నీలకంఠేశ్వరాలయం, శంభునిగుడి, బోధన్ ఏకచక్రేశ్వరాలయం, ఆర్మూర్ సిద్ధుల గుట్ట ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో శైవక్షేత్రాలు మార్మోగు తున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలో మహా శివరాత్రి సందర్భంగా చెన్నూరు, గూడెం, లక్షెట్టిపేట, మంచిర్యాల, వేలాల గోదావరి ఘాట్ల వద్ద వేలాది మంది



భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ధర్మపురి, బాసరలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో దర్వనం చేసుకున్నారు. వేలాల మల్లిఖార్జునస్వామి ఆలయం, కత్తెరశాల మల్లన్న, బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది. బాసర, సోన్, బ్రహ్మపురి వద్ద గోదావరిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. శైవ క్షేత్రాల్లో భక్తుల పూజలు కొనసాగుతున్నాయి. కదిలి పాపహరేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. కొమురం భీం జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా వాంకిడి శివకేశవ ఆలయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. ఈజ్ గాం శివమల్లన్న జాతరకు భక్తులు భారీగా తరలి వచ్చారు. సూర్యాపేట జిల్లాలో శివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని జిల్లాలోని పిల్లలమర్రి, నాగులపాటి అన్నారంలోని ప్రాచీన శివాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మేళ్లచెరువు శ్రీస్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు చేశారు. గద్వాల జిల్లాలో మహాశివరాత్రి సందర్భంగా అలంపూర్ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. కీసర గుట్టలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భద్రాద్రిలో మహాశివరాత్రిని పురస్కరించుకుని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. అన్నపురెడ్డిపల్లి, మోతె వీరభద్ర స్వామి, పాల్వంచ రామలింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని శైవ క్షేత్రాలకు భక్తులతో పోటెత్తాయి. తీర్థాల సంగమేశ్వరాలయం, కూసు మంచి గణపేశ్వరాలయం, పెనుబల్లి నీలాద్రీశ్వరాలయం, బేతు పల్లి గౌతమేశ్వరాలయాల్లో భక్తుల రద్దీ కొనసా గుతోంది. సంగారెడ్డి జిల్లాలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. శివనామస్మరణతో శైవ క్షేత్రాలు మార్మోగుతున్నాయి. ఉదయం నుంచే భక్తులు శైవక్షేత్రాలకు తరలివెళ్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఆ మహాదేవున్ని తనివితీరా దర్శించుకున్నారు. జిల్లాలో ప్రముఖ ఆలయమైన కేతకీ సంగమేశ్వరా లయంలో భక్తుల రద్దీ పెరిగింది.

## అమెరికన్ యూట్యూబర్‌కు బెస్ట్ ఇంటర్నేషనల్ క్రియేటర్ అవార్డు

### అవార్డును అందజేసిన ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు):** న్యూఢిల్లీలోని భారత్ మండపంలో అమెరికా కంటెంట్ సృష్టికర్త ఆండ్రూ హిక్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం 'బెస్ట్ ఇంటర్నేషనల్ క్రియేటర్' అవార్డును అందజేశారు. ఈ గుర్తింపుకు కృతజ్ఞతలు తెలిపిన హిక్స్, తన పనితో ప్రజలను సంతోషపెట్టాలని, భారతదేశం గర్వపడేలా చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆండ్రూ హిక్స్, హిందీ, భోజ్‌పురి భాషలలో ప్రావీణ్యం పొందాడు. ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ కోసం చిన్న వీడియోలను సృష్టిస్తాడు. అవి త్వరగా వైరల్ అవుతాయి. హిక్స్.. విలక్షణమైన యాసకు ప్రసిద్ధి చెంది.. సోషల్ మీడియాలో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరచుకున్నాడు. అతన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు 9 లక్షల మంది ఫాలో అవుతున్నారు. అతని వీడియోలకు మిలయన్లకు పైగా వీక్షణలు వస్తుంటాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు సోషల్ మీడియాలో అగ్రగామి క్రియేటర్లకు అవార్డులు అందజేశారు. మోస్ట్ క్రియేటివ్ క్రియేటర్- ఫిమేల్ అవార్డు శ్రద్ధా జైన్ (అయ్యోశ్రద్ధా), మోస్ట్ క్రియేటివ్ క్రియేటర్-మేల్



టు =జీ రౌనాక్ (బవువా) ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యో శ్రద్ధా తన కంటెంట్ ద్వారా రాజకీయ లేదా సామాజిక సమస్యల వల్ల దేశ మొత్తం వాతావరణంలో ఉద్రిక్తతను తగ్గించడం గూర్చి ప్రస్తావించారు. అయ్యో శ్రద్ధ అనే యూట్యూబ్ ఛానెల్‌ని నడుపుతున్న శ్రద్ధా జైన్, ఆమె సృజనాత్మక సహకారాలకు గౌరవం పొందింది.అంతేకాకుండా, ప్రధానమంత్రి మోదీ జాన్వీ సింగ్‌కు హెరిటేజ్ ఫ్యాషన్ ఐకాన్ అవార్డును.. కబితా సింగ్ (కబితాస్ కిచెన్)కి ఆహార విభాగంలో ఉత్తమ సృష్టికర్త అవార్డును అందజేశారు. అనేక ఇతర ప్రముఖ వ్యక్తులు కూడా వారి విజయాలకు గుర్తింపు పొందారు.మొదటిసారిగా అందించిన నేషనల్ క్రియేటర్స్ అవార్డ్, కథలు చెప్పడం, సామాజిక మార్పుల విశ్లేషించడం, పర్యావరణ స్థిరత్వం, విద్య, గేమింగ్ వంటి వివిధ డొమైన్‌లలో శ్రేష్ఠత, ప్రభావాన్ని గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుంది. సానుకూల మార్పు కోసం సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఇది ఒక వేదికగా పనిచేస్తుంది.

1.5 లక్షలకు పైగా నామినేషన్లు, 10 లక్షల ఓట్లతో ఈ అవార్డుకు అద్భుతమైన స్పందన లభించింది. ముగ్గురు అంతర్జాతీయ సృష్టికర్తలతో సహా విజేతలు 23 మంది ఫైనలిస్టుల నుంచి ఎంపికయ్యారు.

# దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినం

### జ్యోతిర్లింగ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

### ఉజ్జయినిలో సిఎం మోహన్ యాదవ్ పూజలు


**న్యూఢిల్లీ,మార్చి8(వెలుతురు):** దేశవ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు మహా వేడుకగా జరుపుకున్నారు. దేశంలోని అన్ని శైవాలయాలు, జ్యోతిర్లింగాలు.. శివ భక్తులతో నిండిపోయాయి. తెల్లవారు జాము నుంచే ప్రధాన ఆలయాల్లో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఉజ్జయినిలోని మహాకాలేశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజులు, అభిషేకాలు చేశారు. ఆ ఆలయంలో ఇవాళ తెల్లవారుజామున భస్మహారతి నిర్వహించారు. ఆ తర్వాత మహాకాలుడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వారణాసిలోని కాశీ విశ్వనాథుడికి ఇవాళ ఉదయం ప్రత్యేక హారతి ఇచ్చారు. కాశీలో వేల సంఖ్యలో భక్తులు విశ్వనాథుడి దర్శనం కోసం ఎదురుచూస్తున్నారు. సుమారు అయిదు కిలోమీటర్ల మేర అక్కడ భక్తులు క్యూ కట్టనట్లు తెలుస్తోంది. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఢిల్లీలోని గౌరీశంకర్ ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. హరిద్వార్‌లోని ధాకేశ్వర్ మహాదేవ్ ఆలయం వద్ద భక్తులు భారీ క్యూలైన్ కట్టారు. మహారాష్ట్రలోని త్రయం బకేశ్వర్ ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో త్రినేత్రుడి దర్శనం చేసుకుంటున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు లక్షల సంఖ్యలో హాజరయ్యారు. జార్ఖండ్‌లోని దేవ్‌ఘర్‌లో ఉన్న జ్యోతిర్లింగ క్షేత్రమైన బాబా బైద్యనాథ్ ఆలయంలో కూడా భక్తులు కిటకిటలాడిపోయారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న అలువ మహాదేవ్ ఆలయానికి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గుజారాత్ లోని సోమ్‌నాథ్



ఆలయంలో వేకువజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. రామేశ్వరంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సముద్రస్నానాలు ఆచరించి శివుడి దర్శనం చేసుకు న్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న శివాలయాల్లో వేకువ జామునుంచే భక్తుల రద్దీ పెరిగింది. శ్రీకాళహస్తిలోని శివాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో ఆలయ దర్శనం కోసం వస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెల్లవారుజామున హనుమకొండ లోని వెయ్యి స్తంభాల గుడిలో పూజలు నిర్వహించారు. గ్వాలియర్‌లో ఉన్న అచలేశ్వర్ ఆలయంలో కూడా భక్తులు పెద్దగా ఎత్తున దర్శనాలు చేసుకున్నారు. ఏపీ లోని శ్రీశైలంలో కూడా భారీగా పూజలు నిర్వహించారు.

## ఉమ్మడి జిల్లావ్యాప్తంగా శివరాత్రి వేడుకలు

**నల్లగొండ,మార్చి11(వెలుతురు):** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పిల్లలమర్రి, నాగులపాటి అన్నారం, మెళ్లచెర్వు శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారు జాము నుంచే భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుంచే శివాలయాల్లో భక్తులు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. నల్గొండలోని పురాతన ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్ల చెర్వు స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల ఆధ్యాత్మిక సందడి



నెలకొంది. చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి ఆగస్త్యేశ్వర స్వామి దేవాలయాలల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com